


దగా స్థానంలో నిఘా వేసే జాతీయ దిన పత్రిక

# నీలగిరి శంఖారావమ్

సమగ్ర సమాచార దర్శిని
తెలుగు జాతీయ దినపత్రిక

నల్లగొండ | సంపుటి :05 | సంచిక :128 | ఎడిటర్ : కోటగిరి చంద్రశేఖర్ | శుక్రవారం 04-09-2026 | పేజీలు : 4 | వెల : రూ. 3/-

## కేటీఆర్ మైండ్ గేమ్...



హైదరాబాద్, సెప్టెంబర్ 3 ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేయని ప్రతిపక్ష నేత కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఊరూవాడ నిరసనలు చేపట్టాలని కూడా పిలుపునిచ్చారు. వ్యూహాత్మకంగా విసిరిన కేసీఆర్ రాజీనామా బాణాన్ని తట్టుకోవడం బీఆర్ఎస్‌కు తాత్కాలికంగా ఇబ్బందికర అంశమే అయినప్పటికీ, కేసీఆర్ మార్కు మైండ్ గేమ్‌లో ఇది కొత్తేమీ కాదు. ఫామ్‌హౌస్‌కు పరిమితమయ్యారనే దాడిని రేవంత్ తీవ్రతరం చేయడాన్ని బీఆర్ఎస్ అధినాయకత్వం ఒక డైవర్షన్ ప్లాన్ గానే అభివర్ణిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం తన 1,000 రోజుల పాలనా కాలంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, రైతుబంధు, రుణమాఫీ, హైడ్రా కూల్చివేతలు, మూసీ రీజూవినేషన్ వివాదాల నుండి ప్రజా దృష్టిని మళ్లించడానికే రేవంత్ ఈ వ్యక్తిగత విమర్శల ఎత్తుగడను ఎంచుకున్నారని హరీష్ రావు వంటి సీనియర్ నేతలు వెంటనే గళమెత్తారు. రేవంత్ సృష్టిస్తున్న ఈ నెగెటివ్ నారేటివ్‌ను బ్రేక్ చేయడానికి కేసీఆర్ ఇప్పటికే అంతర్గతంగా ఐదు అంచెల ప్రతివ్యూహాన్ని సిద్ధం చేసుకున్నారు.కేసీఆర్ అమలు చేయబోయే మొదటి ప్రతివ్యూహం తెలంగాణ ఆత్మగౌరవ కార్డు . తాను కేవలం ఒక రాజకీయ నాయకుడిని మాత్రమే కాదని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన పితామహుడిననే భావన ప్రజల్లో ఇప్పటికీ ఉంది. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిన నన్ను, కేవలం కొన్ని రోజుల సభలకు హాజరు కాలేదన్న సాకుతో రేవంత్ అవమానిస్తున్నారు అనే సెంటిమెంట్‌ను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం ద్వారా, రేవంత్ చేస్తున్న విమర్శలను తెలంగాణ సాధకుడిపై జరుగుతున్న దాడి గా మలచడం కేసీఆర్ మొదటి ఎత్తుగడ.రెండవది, ఎన్నికల సమయంలో ప్రచారానికి వస్తే రేవంత్ వేసిన పదవుల కోసం బయటకు వస్తున్నారు అనే ముద్ర వేస్తారు. దీన్ని చెరిపేసేందుకు సమయానుకూల రీ-ఎంట్రీ వ్యూహం బీఆర్ఎస్ ఖరారు చేసుకునే అవకాశం ఉంది. రేవంత్ సవాలు చేశారని లేదా కాంగ్రెస్ ధర్నాలు చేస్తోందని వెంటనే రోడ్డుపైకి వస్తే, అది రేవంత్ గెలుపు కిందకే వస్తుంది. అందుకే ఈ నిరసనల వేడి చల్లారాక, సరైన రాజకీయ వాతావరణం చూసుకుని భారీ బహిరంగ సభ ద్వారా కేసీఆర్ గ్రాండ్ ఎంట్రీ ఇవ్వనున్నారు. తాను బయటకు వస్తే అది సొంత రాజకీయ ప్రయోజనాల కోసం కాదని, కాంగ్రెస్ పాలనలో నష్టపోతున్న రైతులు, చేతివృత్తుల వారు, నిరుద్యోగుల సంక్షేమం కోసమేనని నిరూపించేలా కేసీఆర్ పర్యటనల రూట్ మ్యాప్ ఉండబోతోందిఅసెంబ్లీ డిబేట్‌ను ఆయుధంగా మార్చుకోవడం ద్వారా బీఆర్ఎస్ గట్టి షాక్ ఇవ్వాలన్న ఆలోచనలో ఉంది. సెప్టెంబరులో జరగనున్న శాసనసభ సమావేశాలకు హాజరై, కాంగ్రెస్ ఎదుర్కొంటున్న వైఫల్యాలను, అమలు కాని హామీలను నేరుగా సభలోనే ఎండగట్టడం. రేవంత్ విసిరిన 1000 రోజుల పాలన సవాలును స్వీకరించి, సభ సాక్షిగా గణాంకాలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తే, రేవంత్ సృష్టించిన పనిచేయని నాయకుడు అనే ముద్ర ఒక్కసారిగా తుడిచిపెట్టుకుపోతుందనేది కేసీఆర్ నమ్మకం. రేవంత్ రెడ్డి విసురుతున్న వ్యక్తిగత విమర్శలకు నేరుగా కేసీఆర్ సమాధానం ఇవ్వకుండా, కేటీఆర్, హరీష్ రావులను రేవంత్‌పైకి దాడికి దింపడం. ప్రభుత్వంపై ఉన్న ప్రజాగ్రహాన్ని ప్రతిబింబించేలా రోడ్ల మీదకు కేడర్‌ను తరలించడం ద్వారా కాంగ్రెస్ చేస్తున్న కేసీఆర్ రాజీనామా ఆందోళనలను కౌంటర్ చేయడం ఇప్పటికే ప్రారంభమైందిరేవంత్ రెడ్డి ఆడుతున్నది దూకుడుతో కూడిన పొలిటికల్ అఫెన్సివ్ గేమ్ అయితే, కేసీఆర్ అనుసరిస్తున్నది ఆయనమార్క్ స్ట్రాటజిక్ సైలెన్స్ వ్యూహం. కాంగ్రెస్ పాలనపై ప్రజా వ్యతిరేకత పరాకాష్టకు చేరే వరకు వేచి చూసి, సరైన సమయంలో ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టడం ద్వారా రేవంత్ రెడ్డి వేసిన ముద్రను తిప్పికొట్టడమే కేసీఆర్ ముందున్న అసలైన సవాలు.

## నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరగొద్దు



యాదాద్రి భువనగిరి జిల్లా, మునుగోడు నియోజకవర్గం, నారాయణపూర్ మండలం సర్వేల్ గ్రామంలో 76.20 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్న రోడ్లకు శంకుస్థాపన చేశారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ..నారాయణపూర్ మండలం గుడిమల్కాపూర్ నుండి చల్మెడ (వయా సర్వేల్, లింగం వారి గూడెం, సాయిగోని బావి) వరకు 32.90 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోయే డబుల్ రోడ్డు అభివృద్ధి పనులకు,నారాయణపూర్ నుండి సర్వేల్ వరకు (5 కిలోమీటర్లు) 11 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయనున్న రోడ్డు నిర్మాణ పనులకు,, సర్వేల్ నుండి మునుగోడు మండలం పలివెల(వయా మల్లారెడ్డిగూడెం) వరకు 32.30 కోట్ల వ్యయంతో నిర్మించే రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు..గ్రామాల నుండి గ్రామాలకు వెళ్లే రోడ్లన్నీ కూడా 3.75 మీటర్ల వెడల్పుతో ఉండేవని రవాణా సౌకర్యాలు మెరుగై ప్రతి గ్రామంలోకి కార్లు బైకులు బస్సులు వస్తున్న నేపథ్యంలో ఆ రోడ్లని 5.5 మీటర్ల వెడల్పు చేయాలనే ఆలోచనను తానే ప్రభుత్వానికి విన్నవించడంతో ప్రజా ప్రభుత్వం వెంటనే స్పందించడంతో మునుగోడు నియోజకవర్గం లో 5.5 మీటర్ల వెడల్పుతో రోడ్లను అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు... రోడ్ల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , మా సోదరుడు ఆర్ అండ్ బి శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారం వల్లే ఈ రోడ్ల అభివృద్ధి జరుగుతుందన్నారు. రోడ్లను అభివృద్ధి చేసే సందర్భంలో ఆయా గ్రామాల గ్రామస్తుల తో పాటు అన్ని శాఖల అధికారులు ముఖ్యంగా జర్నలిస్టులు మీడియా మిత్రులు సహకరించాలని కోరారు..మంత్రివర్గ విస్తరణ అంశం మంత్రి పదవి ఇచ్చే అంశం అధిష్టానం చేతిలో ఉందని అధిష్టానం ఏది చెబితే అది ఫైనల్ అని మా నాయకుడు రాహుల్ గాంధీ ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉంటానని తెలిపారు.. కొండా సురేఖ అంశం కూడా అధిష్టానం చేతిలో ఉందని అధిష్టానం ఏది చెప్తే అది ఫైనలన్నారు... తాను ఎక్కడ మాట్లాడినా కూడా 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ పై కష్టపడిన కార్యకర్తలకు అన్యాయం జరుగొద్దనేది నా ఆలోచన అని, కష్టపడ్డ కార్యకర్తలకు ఆదుకోవాలని అన్నారు.

## ప్లానింగ్ కమిషన్ వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డిపై వేటు..

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి ఎపిసోడ్‌కు తెరపడింది. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి, చిన్నారెడ్డిని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తొలగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు సురేఖను బర్తరఫ్ చేయాలంటూ రాసిన సిఫారసు లేఖను తెలంగాణ గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి పంపించారు. అలాగే ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మిని కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. రేవంత్ సర్కార్ నిర్ణయంతో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలో, తెలంగాణ రాజకీయాల్లో పెద్దఎత్తున చర్చ మొదలైంది. దీంతో పార్టీ క్రమశిక్షణ లైన్ దాటితే ఎవరినీ ఉపేక్షించేది లేదని అగ్రనాయకత్వం స్పష్టం చేసినట్లయింది.

### చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలేంటి..?

కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఆగస్టు 16వ తేదీన వనపర్తి జిల్లా గోపాల్‌పేటలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సొంత పార్టీకే చెందిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. మేఘారెడ్డి డబ్బులు ఇచ్చి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. వనపర్తి ఎమ్మెల్యే టికెట్ తనకు ఇవ్వాలని రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ చెప్పారని చిన్నారెడ్డి అన్నారు. ఆయన వద్ద డబ్బు లేకపోతే మీరే ఖర్చు పెట్టుకోవాలని ఆదేశించారని పేర్కొన్నారు. అయితే, పార్టీలోని ఎన్నికల కమిటీ డబ్బులకు ఆశపడి తనకు టికెట్ ఇవ్వలేదని ఆరోపించారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను అవినీతి పార్టీగా మేఘారెడ్డి మార్చారని మండిపడ్డారు. తన పనులకూ ఆయన అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని.. తన ఓపిక నశిస్తే మరో జీవన్‌రెడ్డిలా మారి



తిరగబడతానని చిన్నారెడ్డి హెచ్చరించారు.

### మేఘారెడ్డి రియాక్షన్..

తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి వ్యాఖ్యలపై వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాను డబ్బులు ఇచ్చి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నానంటూ చిన్నారెడ్డి చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం సర్వే నిర్వహించిందని, గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులకే టికెట్లు ఇచ్చిందన్నారు. తాను టికెట్ కోసం నగదు ఇచ్చానని ఆరోపించిన చిన్నారెడ్డి.. ఎవరికి ఇచ్చానో వారి పేర్లను కూడా బయటపెట్టాలని మేఘారెడ్డి సవాల్ చేశారు. 2014, 2018 ఎన్నికల వేళ ఇకపై తాను పోటీ చేయబోనని చిన్నారెడ్డి చెప్పారని, పార్టీ అధిష్ఠానం ఎవరికి టికెట్ ఇచ్చినా పార్టీ గెలుపు కోసం పనిచేస్తానని ఆయన చెప్పారన్నారు. చిన్నారెడ్డి అనవసర వ్యాఖ్యలు చేస్తూ పార్టీతో పాటు తన ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నారని మేఘారెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేయడం దారుణం



నారాయణపేట జిల్లా: తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బర్తరఫ్ అంశంపై బీఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖను బర్తరఫ్ చేయడం అన్యాయమని అన్నారు. పార్టీ అంతర్గత విషయమైనా ఓ బీసీ మహిళా మంత్రిని పదవి నుంచి తొలగించడం దారుణమన్నారు. నారాయణపేట జిల్లా కోస్గిలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నేతృత్వంలో 'బీఆర్ఎస్ రైతు గర్జన' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఎంతోమంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడారని అన్నారు. కానీ ఓ బీసీ మహిళపై మాత్రమే చర్యలు తీసుకోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. బీసీ మహిళ కాబట్టే మంత్రి పదవి నుంచి సురేఖను తొలగించారని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. అనేక మంది పార్టీ లైన్ దాటినా వారిపై చర్యలు లేవన్నారు. కొంతమంది మంత్రులకు ఒక న్యాయం.. సురేఖకు మరో న్యాయమా? అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. అనేక మంది మంత్రులపై అవినీతి, కమీషన్లు తీసుకుంటున్నారనే ఆరోపణలు వచ్చాయని, వారిపై చర్యలు లేవని మండిపడ్డారు. బీసీలను ఇప్పటికే కాంగ్రెస్ అనేక రకాలుగా మోసం చేసిందని, సురేఖ పట్ల కాంగ్రెస్ కక్షపూరితంగా వ్యవహరించిందని శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు.

## మంత్రివర్గం నుంచి కొండా సురేఖ ఔట్




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. మంత్రి వర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్ అయ్యారు. ఈ మేరకు ఆమెను తక్షణమే తొలగిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ బర్తరఫ్‌కు సంబంధించిన అధికారిక సిఫార్సును ఇప్పటికే రాష్ట్ర గవర్నర్‌కు పంపినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం స్పష్టం చేసింది.దీనితో పాటు పలు కీలక నామినేటెడ్ పదవుల్లో ప్రభుత్వం మార్పులు, నియామకాలు చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా ఉన్న డాక్టర్ జి. చిన్నారెడ్డి నియామకాన్ని తక్షణమే రద్దు చేస్తున్నట్లు సీఎం రేవంత్ నిర్ణయించారు. చిన్నారెడ్డి స్థానంలో గద్వాల్ విజయలక్ష్మిని ప్రణాళికా సంఘం నూతన ఉపాధ్యక్షురాలిగా నియమించారు. మరోవైపు, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారదను నియమిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. అలాగే, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్‌పర్సన్‌గా మాజీ రాజ్యసభ సభ్యురాలు జి. సుధారాణిని నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ బర్తరఫ్‌కు ముందు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీ పెద్దలతో చర్చలు జరిపారు. కొండా సురేఖ వ్యవహార శైలిపై పార్టీలో తీవ్ర స్థాయిలో అసంతృప్తి ఉన్నట్లు తెలుస్తోంది. ఆమె పదే పదే పార్టీ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారని సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధిష్టానానికి స్పష్టం చేసినట్లు సమాచారం. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించేది లేదనే కఠినమైన సంకేతాలు శ్రేణులకు ఇవ్వాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అధిష్టానానికి తేల్చి చెప్పారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఢిల్లీలో పార్టీ పెద్దలతో రెండు రోజుల పాటు సుదీర్ఘ చర్చలు జరిపిన అనంతరం రేవంత్ హైదరాబాద్‌కు తిరుగు పయనమయ్యారు. మొత్తం మీద అధిష్టానం కఠిన చర్యలతో చోటుచేసుకున్న ఈ ఆకస్మిక పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

## ఈనెల 7లోగా జీఓ97ను ఉపసంహరించుకోవాలి...



హైదరాబాద్,పాలిటెక్నిక్ విద్యార్థుల గొంతు కోసే జిఓ97 ను ప్రభుత్వం ఈ నెల 7వ తేదీ లోగా ఉపసంహరించుకోవాలని మాజీమంత్రి, బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం ఇందిరా పార్కు వద్ద పాలిటెక్నిక్ విద్యార్థులు జిఓ 97 కు వ్యతిరేకంగా చేపట్టిన ధర్నాకు హాజరై విద్యార్థుల ఆందోళనకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లక్ష మందికి పైగా పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్ ను ప్రశ్నార్థకం చేసే జిఓ 97 ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని 20 రోజుల నుండి విద్యార్థులు పోరాటం చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. వెంటనే జిఓను రద్దు చేయకుంటే ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.పాలిటెక్నిక్ కాలేజీలకు చెందిన ఆస్తుల కోసమే ముఖ్యమంత్రి జిఓ 97 ను తీసుకొచ్చారని విమర్శించారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో విద్యార్థులు రోడ్లపైకి వచ్చింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. పాలిటెక్నిక్ కాలేజీలను ప్రయివేట్ పరం చేయాలనే దుర్మార్గపు ఆలోచనతోనే స్కిల్ యూనివర్సిటీకి బదలాయించాలని చర్యలు చేపట్టిందని మండిపడ్డారు.ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యం తో నడిచే యూనివర్సిటీ కి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండే రెండేళ్లు మాత్రమే మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థుకు బి ఆర్ ఎస్ పార్టీ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని ప్రకటించారు. లేబర్ డిపార్ట్మెంట్ పరిధిలోని ITI లను మూసివేసి, పాలిటెక్నిక్ కాలేజీలను లేబర్ డిపార్ట్మెంట్ పరిధిలోకి తీసుకొస్తామని ప్రకటించడం ఎంతవరకు సబబు అని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు. జిఓ 97 పై విచారణకు కమిటీ వేశామని ముఖ్యమంత్రి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.అసలు జిఓ 97 తీసుకురావాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ప్రయివేట్ వ్యక్తులకు పాలిటెక్నిక్ ఆస్తులను కట్టబెట్టేందుకు, తాకట్టు పెట్టేందుకు కుట్రలు చేస్తుందని స్పష్టం చేశారు. సీనియర్ IAS ఆకునూరి మురళి వంటి వంటి వ్యక్తులు కూడా ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలను సమర్ధించడం బాధాకరం అన్నారు. ప్రజా పాలన అని చెప్పుకుంటూ ఈ ప్రభుత్వం దోపిడీ దొంగల లాగా దోపిడీకి పాల్పడుతుందని

## కేసీఆర్ ను 'కాకి' తో పోల్చిన మంత్రి పొంగులేటి

ఖమ్మం: ఖమ్మం జిల్లా కూసుమంచి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ అగ్రనేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను 'పెద్ద కాకి'తో పోలుస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపాయి. "బీఆర్ఎస్ పెద్ద కాకి ఫామ్‌హౌస్‌లో పండుకుంటే.. బయట ఉన్న పిల్ల కాకులు పిచ్చి వాగుడు వాగుతున్నాయి" అంటూ ఘాటుగా విమర్శించారు. అధికారం కోల్పోయిన ఓర్వలేక ప్రతిపక్ష నేతలు ప్రభుత్వంపై అనవసరంగా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, విమర్శలు మాని నిజమైన ప్రతిపక్ష పాత్రను పోషించాలని పొంగులేటి సూచించారు.ఈ బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 1000 రోజుల్లోనే ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను, హామీలను విజయవంతంగా అమలు



సంపాదకీయం

శుక్రవారం 04-09-2026

# పెళ్లి పెటాకులు ఎందుకు అవుతున్నాయి..

మనదేశంలో వివాహేతర సంబంధాలు పెట్టుకుంటున్న వారి సంఖ్య అధికంగానే ఉంది. ప్రతిరోజూ వార్తల్లో అక్రమ సంబంధాల కోసం భర్తలను చంపేస్తున్న భార్యల గురించి వింటూనే ఉన్నాము. ఎందుకిలా జీవితాలు నాశనం చేసుకుంటున్నారని తిట్టుకుంటూ ఉంటాము. అయితే దీని వెనక అనేక సామాజిక, మానసిక, ఆర్థిక కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఒక వయసు దాటాక ఆ వ్యక్తులు ఎదుర్కొనే పరిస్థితులు, మారుతున్న జీవనశైలి.. అన్నీ కలిపి వారిని అక్రమ సంబంధాల వైపు ఆకర్షితులయ్యేలా చేస్తాయని చెబుతున్నారు. పెళ్లయిన తర్వాత జీవితాంతం ఒక్క జీవిత భాగస్వామితోనే ఉండాలన్నది భారతీయ సాంప్రదాయం. కానీ పెళ్లైన పదేళ్ల తర్వాత ఎక్కువ మంది తమ భాగస్వాములను మోసం చేస్తున్నారు. పురుషులు మాత్రమే కాదు మహిళలు కూడా ఇలాంటి పనులు అధికంగానే చేస్తున్నారు. ముఖ్యంగా 35 నుంచి 40 ఏళ్ల లోపు ఉన్న మహిళలు అక్రమ సంబంధాల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుంది? దీనికి కారణాలేంటో కూడా వివరిస్తున్నారు నిపుణులు.ఆ మధ్య మియాపూర్ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి ట్యాంక్ బండ్ మీద నుంచి దూకేసి ఆత్మహత్య చేసుకున్నాడు. దీని వెనక ఒక బలమైన కారణం ఉంది. అతని భార్య ఇష్టానుసారంగా తిరిగేది. అనేక మందితో వివాహేతర సంబంధం పెట్టుకునేది. ఈ విషయం అతడికి తెలుసు. వివాహం జరిగి.. పిల్లలు ఉండడంతో భార్య చేసిన తప్పులను అతను క్షమించాడు. చివరికి ఆమె తన ప్రియుళ్ళను ఇంటికి తీసుకురావడం మొదలుపెట్టింది. వారితో సన్నిహితంగా ఉన్నప్పుడు వీడియోలు షూట్ చేయించుకుని.. వాటిని చూస్తూ ఆనందించేది. అయితే ఆ వీడియోలు బయటికి రావడంతో ఆమె భర్త ఆత్మహత్య చేసుకున్నాడు.కేవలం ఇది అతని స్టోరీ మాత్రమే కాదు. సమాజంలో చాలామంది మగాళ్ల పరిస్థితి ఇప్పుడు ఇలానే మారిపోయింది. ఓ టీవీ ఇంటర్వ్యూలో ఓ మహిళ మానసిక విశ్లేషకురాలు సంచలన విషయాలను వెల్లడించారు. ఒకప్పుడు మగవాళ్ళు వివాహేతర సంబంధాలు పెట్టుకునేవారని.. ఆ సంబంధాలను వారు స్టేటస్ సింబల్ లాగా భావించే వారిని.. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయిందని.. మగవాళ్ళ స్థానంలోకి ఆడవాళ్లు వచ్చేసారని ఆమె చెప్పేసింది. తన వద్దకు వచ్చే వారిలో ఎక్కువ శాతం కేసులు ఇవే ఉన్నాయని ఆమె చెప్పడం ఆందోళన కలిగిస్తోంది.పైగా నేటి కాలంలో 90% భర్తలు ఇలానే ఉన్నారని.. తమ భార్యలు వివాహేతర సంబంధాలు పెట్టుకున్నప్పటికీ సర్దుకొని ఊరుకుంటున్నారని ఆమె చెప్పుకొచ్చింది. అప్పటికే పెళ్లి కావడం.. పిల్లలు కూడా పుట్టడంతో.. భార్య ఎన్ని తప్పులు చేసిన సరే భర్తలు నిశ్శబ్దంగా ఉండిపోతున్నారని.. పిల్లల కోసం అన్నింటినీ త్యాగం చేస్తున్నారని ఆ మహిళ మానసిక విశ్లేషకురాలు వాపోయింది. భార్యలు ఎన్ని తప్పులు చేసినా సరే భర్తలు నిశ్శబ్దంగా ఉండి పోవడం వల్ల.. కొంతమంది రెచ్చిపోతున్నారని.. విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని ఆ మహిళ మానసిక విశ్లేషకురాలు చెప్పుకొచ్చింది. ఇష్టానుసారంగా తిరిగే మహిళలు కౌన్సిలింగ్ ద్వారా కూడా మారే అవకాశం లేదని ఆ మహిళ విశ్లేషకురాలు వాపోయింది. మరో వైపు పురుషుల శృంగార సామర్థ్యంపై నిర్వహించిన ఓ తాజా సర్వేలో విస్తుగొలిపే విషయాలు వెల్లడయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పురుషుల్లో సగం మంది అంగస్తంభన సమస్యలతో బాధపడుతున్నారట. 50 ఏళ్ల లోపు ఉన్న పురుషుల్లో 50 శాతం మంది ఈ సమస్యతో సెక్స్‌ను ఎంజాయ్ చేయలేకపోతున్నారని తేలింది. లండన్‌లోని కింగ్స్ కాలేజీ పరిశోధకులు నిర్వహించిన సర్వేలో.. పురుషుల లైంగిక సామర్థ్యం రోజు రోజుకు తగ్గిపోతోందని వెల్లడైంది. వాళ్లు నిర్వహించిన సర్వేలో బ్రెజిల్‌లోని పురుషుల్లో 40 ఏళ్లలోపు వాళ్లలో.. 35.6 శాతం మంది 18-25 వయస్కులు అంగస్తంభన సమస్యతో మదనపడుతున్నారు. 30.7 శాతం మంది 26-40 ఏళ్ల వయస్కులు ఈ సమస్యతో మానసికంగా కుంగిపోతున్నారు.రోజూవారీ జీవితంపై పడిన ప్రభావమే.. ఈ సమస్యకు కారణమని, ఉరుకుల పరుగుల జీవితంలో ఒత్తిడి వల్ల దీని బారిన పడుతున్నారని తేలింది. హృద్రోగ సమస్యలు, మతిమరుపు, అకాల మరణం లాంటివి కూడా ఏర్పడుతున్నాయని పరిశోధకులు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 2025 నాటికి 322 మిలియన్ల పురుషులు అంగస్తంభన సమస్యను ఎదుర్కొంటారని వెల్లడించారు. 1995లో ఆ సంఖ్య 152 మిలియన్లుగా ఉండేది. యూకేలో 11.7 మిలియన్ల మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని, ప్రతి 8 మందిలో ఒకరు బాధితులేనని పేర్కొన్నారు.లైఫ్ స్టైల్ మార్చుకుంటే ఈ సమస్య నుంచి గట్టెక్కవచ్చని తెలిపారు. బరువు తగ్గడం, ధూమపానానికి దూరంగా ఉండటం, ఆరోగ్యకర ఆహారం తినడం, ప్రతి రోజూ వ్యాయామం చేయడం వల్ల అంగస్తంభన సమస్యలను దూరం చేసుకోవచ్చని వివరించారు.ఇటువంటి మనసు కలిగి ఉన్నవాళ్లు పిల్లల్ని కూడా సరిగా పెంచలేరని.. పిల్లలపై కూడా ఆ ప్రభావం పడుతుందని ఆ మహిళ విశ్లేషకురాలు వివరించింది. ఇటువంటి వాళ్లను సాధ్యమైనంతవరకు మార్చేందుకు భర్తలు ప్రయత్నించాలని.. లేనిపక్షంలో దూరంగా ఉండటమే మంచిదని ఆమె చెప్పుకొచ్చారు. తమ సంబంధాలకు అడ్డుపడే వారిని ఏదైనా చేసే మనస్తత్వం ఇటువంటి మహిళల్లో ఉంటుందని.. అటువంటి మహిళలకు గట్టి గుణపాఠం చెబితేనే బాగుంటుందని ఆ మహిళా విశ్లేషకురాలు చెప్పింది. ఆమె మాట్లాడిన మాటలకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనం కలిగిస్తోంది.దంపతుల్లో చాలామందికి ఇతరులతో తమ జీవిత భాగస్వామిని పోల్చి చూసుకునే బలహీనత ఉంటుంది. తాను ఆశించినట్టు భర్త లేడనో, సంసార సుఖం విషయాన్ని పట్టించుకోవడం లేదనో అసంతృప్తికి లోనవుతుంటారు. ఈ అసంతృప్తిలో వివాహేతర సంబంధాల ఉచ్చులో పడుతుంటారు. విషయం బయటపడ్డాక కాపురాలు కూలుతుండటం ఇటీవల కాలంలో ఎక్కువైంది. వివాహేతర సంబంధాలు విభేదాలకు కారణమై చివరికి విడాకుల వరకు వెళ్తున్నాయి. ఇష్టపడి పెళ్లి చేసుకున్న వారిలోనూ ఈ సమస్య ఉండటం, అదీ పెళ్లయ్యాక గోల్డెన్ పీరియడ్‌గా చెప్పుకునే మూడేళ్లలోపే ఈ సమస్యలు రావడం గమనార్హం. ఓ సర్వే ప్రకారం మన దేశంలో ఏటా విడాకులు తీసుకుంటున్న జంటలు 13 లక్షల 60 వేల మంది వరకు ఉన్నారని అంచనా. విడాకులు తీసుకుంటున్న వారిలో విడిగా ఉండేందుకు ఇష్టపడుతున్న మహిళల సంఖ్య అధికం. ఈశాన్య రాష్ట్రాల్లో ఈ సంఖ్య మరీ ఎక్కువగా ఉంది. మిజోరాంలో విడాకుల కేసులు అధికంగా ఉంటున్నాయి. అలాగే కులాంతర వివాహాలు అక్కడే ఎక్కువగా జరుగుతున్నాయి. ఇలా ఒంటరిగా ఉండే మహిళలు కూడా పరాయి పురుషుని సాన్నిహిత్యాన్ని కోరుకుంటున్నారు.

# డిజిటల్ మోసాలకు కళ్ళెం వేసేదెలా?



హైదరాబాద్,భారతదేశంలో ప్రభుత్వ చొరవ, పెరుగుతున్న ఇంటర్నెట్ వినియోగం, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ విప్లవం కారణంగా డిజిటల్ చెల్లింపులు శరవేగంగా పెరిగాయి. డిజిటల్ చెల్లింపులు ప్రారంభం అయి పదేళు పూర్తయింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, 201617 ఆర్థిక సంవత్సరంలో యుపిఐ ద్వారా 1.78 కోట్ల లావాదేవీలు మాత్రమే జరిగాయి. 2025- 26 నాటికి ఆ సంఖ్య 24,162 కోట్లకు పైగా పెరిగింది. అంటే కేవలం పదేళ్లలో లావాదేవీల సంఖ్య దాదాపు 13 వేల రెట్లు పెరిగింది. అదే సమయంలో లావాదేవీల మొత్తం విలువ కూడా అనూహ్యంగా పెరిగింది. 2016 -17లో రూ.0.07 లక్షల కోట్లుగా ఉన్న లావాదేవీల విలువ, 2025-26 నాటికి సుమారు రూ. 314 లక్షల కోట్లకు చేరుకుంది. ఇది 4 వేల రెట్లకు పైగా పెరుగుదల అని చెప్పింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మొత్తం డిజిటల్ లావాదేవీలలో దాదాపు 46 శాతం వాటాతో భారత్ గ్లోబల్ లీడర్‌గా నిలిచింది. ఎన్‌పిసిఐ ప్రవేశపెట్టిన యుపిఐ వ్యవస్థ ద్వారా స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు, క్షణాల్లో ఉచితంగా డబ్బులు పంపే సౌలభ్యం లభించింది.దేశంలో చిన్న కిరాణా దుకాణాల నుండి పెద్ద మాల్స్ వరకు క్యూఆర్ కోడ్‌లు విపరీతంగా పెరిగాయి. 2024 2025 మధ్య కాలంలోనే దేశంలో యుపిఐ క్యూఆర్ కోడ్‌ల సంఖ్య 321 మిలియన్ల నుండి 678 మిలియన్లకు పెరిగింది. కూరగాయలు, టీ, చిన్న వస్తువుల కొనుగోలు వంటి రోజువారీ అవసరాలకు కూడా ప్రజలు యుపిఐని అలవాటు చేసుకున్నారు. దీనివల్ల సగటు లావాదేవీ విలువ తగ్గుతూ వస్తోంది. డిజిటల్ ఇండియా ఉద్యమంలో భాగంగా నగదు రహిత ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు ప్రజల్లో అవగాహనను పెంచాయి. 2016 నోట్ల రద్దు డిజిటల్ చెల్లింపులకు పునాది వేయగా, కొవిడ్-19 మహమ్మారి సమయంలో వైరస్ భయంతో ప్రజలు కాంటాక్ట్‌లెస్ చెల్లింపుల వైపు మొగ్గుచూపడం వల్ల ఈ రంగానికి ఊపు వచ్చింది. భారతదేశంలో డిజిటల్ లావాదేవీల వినియోగం విస్తృతంగా పెరగడంతో, ఫిషింగ్, విషింగ్ మోసాల సంఖ్య కూడా పెరిగింది.మోసగాళ్లు బ్యాంకు కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్‌లుగా నటిస్తూ, ఖాతాను యాక్టివ్‌గా ఉంచుకోవడానికి అమాయక వినియోగదారులను ఆన్‌లైన్‌లో వారి ఎలక్ట్రానిక్ నో- యువర్ -కస్టమర్‌ను పూర్తి చేయమని లేదా అప్‌డేట్ చేయమని ఒప్పించి విషింగ్ మోసాలకు పాల్పడతారని గ్రహించండి. మీ పిన్... మీ పర్సనల్ ఐడెంటిఫికేషన్ నెంబర్ అంటే పిన్, ఒటిపిలను ఎవరికీ చెప్పకూడదు. మీ బ్యాంక్ ఖాతా యుపిఐ పిన్, ఎటిఎం పిన్ లేదా మీ మొబైల్‌కు వచ్చే ఒటిపిలను ఎవరితోనూ పంచుకూడదు. బ్యాంక్ అధికారులు లేదా కస్టమర్ కేర్ ప్రతినిధులు సైతం వీటిని ఎప్పటికీ అడగరని గుర్తుంచుకోండి. ఎవరో మీకు ఫోన్ చేసి మీ రహస్య సమాచారాన్ని అడిగితే మాత్రం మీరు అప్రమత్తంగా ఉండాలి. వీటితోపాటు అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా ఉండాలి. మనలో ఎక్కువ శాతం మంది ఎదుర్కొనే ఇబ్బంది ఇది. 'మీకు లాటరీ తగిలింది', 'మీ విద్యుత్ బిల్లు అప్‌డేట్ చేయకపోతే కరెంట్ కట్ అవుతుంది' లేదా 'మీ బ్యాంక్ ఖాతా బ్లాక్ అయింది' అంటూ వచ్చే ఎస్ఎంఎస్, ఇ మెయిల్స్ లేదా వాట్సాప్ సందేశాలలోని లింకులను అస్సలు క్లిక్ చేయవద్దు. ఎపిఐ పేరుతో అపరిచిత వ్యక్తులనుంచి వచ్చే మెసేజ్‌ల జోలికి పోవద్దు. యుపిఐ ద్వారా ఎవరికైనా డబ్బులు పంపడానికి మాత్రమే పిన్ నంబర్ ఎంటర్ చేయాలి. ఎవరైనా మీకు డబ్బులు పంపుతున్నామని చెప్పి, మిమ్మల్ని పిన్ నంబర్ ఎంటర్ చేయమని అడిగితే అది వంద శాతం మోసమే. ఎందుకంటే మీరు పిన్ నెంబర్ ఎంటర్ చేస్తే మీ ఖాతా ఖాళీ అవుతుందని నమ్మండి. ఎవరైనా పంపిన క్యూఆర్ కోడ్‌ని మీరు స్కాన్ చేస్తే మీ డబ్బులు హుష్‌కాకి అయిపోతాయి. గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ యాప్ స్టోర్ వంటి అధీకృత సంస్థల నుండి మాత్రమే బ్యాంకింగ్, డిజిటల్ పేమెంట్ యాప్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి. తెలియని వెబ్‌సైట్ల నుండి యాప్‌లను ఇన్‌స్టాల్ చేయవద్దు.ఎవరైనా ఫోన్ చేసి ఈ యాప్ వాడండి అని చెబితే మీ డేటా చౌర్యానికి గురి అవుతుందని నమ్మండి. ఇటీవలి కాలంలో కొంతమంది వ్యక్తులు కొత్త టెక్నిక్స్ వాడుతున్నారు. ఎనీడెస్క్ , టీమ్‌వ్యూయర్ వంటి స్క్రీన్ షేరింగ్ యాప్‌లను తెలియని వ్యక్తుల మాటలు నమ్మి మీ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేయవద్దు. వీటి ద్వారా మోసగాళ్లు మీ ఫోన్ స్క్రీన్‌ను చూస్తూ మీ బ్యాంక్ వివరాలను దొంగిలిస్తారు. మీకు తెలియకుండా మీ డేటా కాజేసి మీ బ్యాంకు ఖాతాను కొల్లగొట్టేస్తారు. మీ చెల్లింపు యాప్‌లకు, మొబైల్‌కు సులభంగా ఊహించలేని బలమైన పాస్‌వర్డ్‌లను వాడాలి. అక్షరాలు, నంబర్లు, స్పెషల్ క్యారెక్టర్ల కలయికతో బలమైన పాస్‌వర్డ్‌లు, పిన్‌లు సెట్ చేసుకోండి. వీలైతే ఫింగర్‌ప్రింట్ లేదా ఫేస్ లాక్ వంటి బయోమెట్రిక్ భద్రతను ఆన్ చేసుకోండి. ఇవి మీ బ్యాంకింగ్ లావాదేవీలను సేఫ్‌గా ఉంచుతుంది. మీరు ఎక్కువగా డిజిటల్ చెల్లింపులు చేస్తుంటే.. మీకు ఏదైనా సాంకేతిక సాయం అవసరం అవుతుంది. ఏదైనా బ్యాంక్ లేదా పేమెంట్ యాప్ కస్టమర్ కేర్ నంబర్ కావాలంటే గూగుల్‌లో వెతకడం సురక్షితం కాదు. సైబర్ నేరగాళ్లు గూగుల్‌లో నకిలీ నంబర్లను ఉంచుతారు. ఎల్లప్పుడూ సదరు బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ లేదా యాప్‌లో ఉన్న నంబర్లను మాత్రమే సంప్రదించండి. గూగుల్‌లో వెతికితే మాత్రం మీకు బ్యాంకింగ్ పేరుతో కేటుగాళ్ళు కొత్త నెంబర్లను ఇచ్చి మోసం చేస్తారు.మీ బ్యాంక్ ఖాతా నుండి జరిగే ప్రతి లావాదేవీకి వచ్చే ఎస్ఎంఎస్ అలర్ట్‌ను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండండి. మీ అనుమతి లేకుండా ఏదైనా డబ్బు కట్ అయినట్లు గుర్తిస్తే వెంటనే బ్యాంక్‌కు ఫిర్యాదు చేయండి. ఎవరైనా ఫోన్ అడిగితే ఇవ్వకండి.. మీ ఫోన్ ద్వారా, మీ పేమెంట్ యాప్‌లనుంచి డబ్బు కొట్టేసే ప్రమాదం ఉందని గ్రహించండి. తెలియని వ్యక్తులు పంపే క్యూఆర్ కోడ్‌లను అసలు స్కాన్ చేయవద్దు. ముఖ్యంగా ఓఎల్ఎక్స్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో వస్తువులు కొనేటప్పుడు లేదా అమ్మేటప్పుడు 'అడ్వాన్స్ ఇస్తాం, ఈ ~= కోడ్ స్కాన్ చేయండి' అని చెబితే నమ్మవద్దు. మనం క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే మన అకౌంట్ నుంచి డబ్బులు కట్ అవుతాయి. ఒక్కోసారి మొత్తం ఖాళీ అవుతుందని గ్రహించండి. వెంటనే జాతీయ సైబర్ నేరాల హెల్ప్‌లైన్ నంబర్ 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయండి లేదా వెబ్‌సైట్‌లో రిపోర్ట్ చేయండి. అలాగే మీ బ్యాంక్‌ను సంప్రదించి ఖాతాను/కార్డును బ్లాక్ చేయించండి. అధునాతన చెల్లింపు పద్ధతుల వినియోగం పెరగడంవల్ల, డిజిటల్ చెల్లింపు వ్యవస్థలను, మానవ బలహీనతలను ఆసరాగా చేసుకుని మోసగాళ్లు మోసాలకు పాల్పడటానికి మీరు చేజేతులా అవకాశం కల్పించకండి.

# హిజ్రాలు దందా మాములుగా లేదుగా...



రంగారెడ్డి,గతంలో రైళ్లలో మాత్రమే హిజ్రాలు కనిపించేవారు. ప్రయాణికులనుంచి డబ్బులు వసూలు చేసేవారు. డబ్బులు ఇవ్వకపోతే వీరంగం సృష్టించేవారు. హిజ్రాల తాకిడి పెరిగిపోవడంతో రైల్వే శాఖ అధికారులకు ప్రయాణికులు ఫిర్యాదు చేశారు.. రైల్వే శాఖ ఎంతగా కట్టడి చేసేందుకు ప్రయత్నించినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది.రైళ్లను దాటి ఇప్పుడు హిజ్రాలు ఏకంగా గ్రామాల మీద పడుతున్నారు. పెళ్లిళ్ల లేదా ఏదైనా వేడుకలు చేసుకుంటే అక్కడికి వచ్చి వీరంగం సృష్టిస్తున్నారు. డబ్బులు ఇవ్వకపోతే అసభ్యకరమైన పదజాలాన్ని ఉపయోగిస్తున్నారు. అంతేకాదు ఇంకా రాయడానికి వీలైన దుర్మార్గమైన చేష్టలకు పాల్పడుతున్నారు. హిజ్రాల వ్యవహార శైలి వల్ల ఇబ్బంది పడ్డవారు పోలీసులకు ఫిర్యాదులు కూడా చేస్తున్నారు. ఆ హిజ్రాలను గుర్తించి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి పంపిస్తున్నారు. ఆయనప్పటికీ హిజ్రాల వ్యవహార శైలి మారిపోవడం లేదు. పైగా ఆశీర్వాదం పేరుతో హిజ్రాలు శుభకార్యాలు జరిగే చోటుకు వస్తున్నారు. అడిగినంత ఇవ్వకపోతే వీరంగం సృష్టిస్తున్నారు.తాజాగా తెలంగాణ రాష్ట్రంలో ఓ ప్రాంతంలో ఓ కుటుంబానికి చెందినవారు వివాహం నిర్వహిస్తున్నారు. ఆ వేడుకను అంగరంగ వైభవంగా జరుపుతున్నారు. వేడుక జరిగే ఫంక్షన్ హాల్ వద్దకు హిజ్రాలు వచ్చారు. డబ్బులు డిమాండ్ చేశారు. ఏకంగా 50,000 ఇవ్వాలని కోరారు. దానికి ఆ వివాహం జరిగే కుటుంబ సభ్యులు ఒప్పుకోలేదు. పైగా ఫంక్షన్ హాల్ తలుపు వద్ద కూర్చున్నారు. చివరికి 20000 ఇస్తామని చెబితే హిజ్రాలు ఊరుకోలేదు. బూతులతో రెచ్చిపోయారు. అంతేకాదు మరో 10 మందిని పిలిపించుకొని హంగామా సృష్టించారు. చివరికి 35000 తీసుకొని వెళ్ళిపోయారు. ఈ విషయాన్ని హైదరాబాద్ నగరానికి చెందిన ఒక వ్యక్తి సోషల్ మీడియా వేదికగా బయటపెట్టాడు."హిజ్రాల దూకుడుకు అడ్డుకట్ట వేసే మార్గం లేదా. తెలంగాణ పోలీసులు వారిని ఏమీ చేయలేరా. ఈ స్థాయిలో ధర్నానికి పాల్పడుతుంటే ఏం చేయాలి.. శుభకార్యాలు జరిపే ఇండ్ల మీద పడుతున్నారు. బూతులతో రెచ్చిపోతున్నారు. డబ్బులు ఇవ్వకపోతే దాడులు చేసేందుకు కూడా వెనుకాడటం లేదు. ఇటువంటివారిని ఎలా అడ్డుకోవాలి.. ఎలాంటి చర్యలు చేపడితే ఎటువంటి వారు ఇండ్ల మీదికి రారు.. పోలీసులు ఏమైనా పరిష్కార మార్గం చూపిస్తారా.. ఇటువంటివారు వస్తారేమోనని భయంతో పెళ్లి వేడుకలు కూడా జరుపుకోవడం కష్టంగా ఉందని" ఆ వ్యక్తి వాపోయాడు. మరి హిజ్రాల దూకుడు ఎలా అడ్డుకట్ట వెయ్యాలో తెలంగాణ పోలీసులే ఒక నిర్ణయం తీసుకోవాలని సోషల్ మీడియాలో విజ్ఞప్తులు వెల్లువెత్తుతున్నాయి.

# భారత్‌ను అస్థిర పనిచేందుకు కుట్ర..

న్యూఢిల్లీ, మన దేశానికి పొరుగున ఉన్న శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో జెన్‌జీ ఉద్యమాలు రెజీమ్ చేంజ్ తీసుకొచ్చాయి. భారత్‌లో కూడా అలాంటి మార్పులు కావాలనే వాదనలు వినిపిస్తున్నాయి. శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్‌లలో ప్రభుత్వ మార్పులు, తిరుగుబాటు ఉద్యమాలతో పాలనా వ్యవస్థలు బలహీనపడ్డాయి. సామాజిక అసమతుల్యత పెరిగింది. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు సహాయక చర్యలు, అంతర్జాతీయ సహకారం సమర్థవంతంగా నిర్వహించలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. నేపాల్‌లో ఇటీవలి వరదల సమయంలో సహాయం అందించడంలో విఫలతలు కనిపించాయి. పాలనా అనుభవం, సంస్థాగత సామర్థ్యం లోపం దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. అభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వ మార్పుతో రాదు.. సుస్థిర వ్యవస్థలు, బాధ్యతాయుత పాలన అవసరం అని ఈ అనుభవాలు చెబుతున్నాయి.భారత్‌లో సాపేక్షంగా స్థిరమైన ప్రభుత్వం, సంస్థాగత నిర్మాణం ఉన్నాయి. అయినప్పటికీ కొన్ని వర్గాలు పాలకుల మార్పును లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. దేశం అస్థిరపడితే ప్రాంతీయ శక్తులు, ముఖ్యంగా చైనా లాంటి దేశాలు లాభపడతాయనే అంచనాలు కొందరిలో ఉన్నట్లు చర్చలు జరుగుతున్నాయి. కొన్ని శక్తులు విదేశీ ప్రభావాలకు లోనై దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, లెబనాన్‌లాంటి అస్థిర దేశాల నమూనాను భారత్‌పై ప్రయోగించాలనే ఆలోచనలు ప్రమాదకరమని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు, అల్లర్లు సృష్టించే ప్రయత్నాలు ఇందులో భాగంగా కనిపిస్తున్నాయిఎన్నికల సమయంలో లేదా అంతర్జాతీయ సదస్సులు జరుగుతున్నప్పుడు రైతు ఉద్యమాలు, సరిహద్దు ఆందోళనలు వంటివి తీవ్రరూపం దాల్చిన ఉదాహరణలు ఉన్నాయి. ఇప్పుడు బ్రిక్స్ వంటి కార్యక్రమాలను అడ్డుకునేందుకు కొత్త ఉద్యమాలు ప్రారంభం కాబోతున్నాయనే చర్చలు ఉన్నాయి. చిన్న సంఘటనలను పెద్దవిగా చిత్రీకరించి, వాటిని దేశవ్యాప్త అశాంతికి కారణంగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నట్లు కనిపిస్తోంది. బిహార్‌లో జరిగిన ఒక ఘటనను అతిగా ప్రచారం చేసి రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నాలు దీనికి ఉదాహరణ. ఇలాంటి ప్రచారాలు సమాజంలో అప్రమత్తతను తగ్గించి, అవాస్తవాలను నిజాలుగా చూపే ప్రమాదం ఉంది.ఏ దేశంలోనైనా ప్రభుత్వ మార్పు ప్రజాస్వామ్య మార్గంలోనే జరగాలి. హింసాత్మక తిరుగుబాట్లు, అస్థిరత సృష్టించే ప్రయత్నాలు దీర్ఘకాలిక నష్టాలకు దారితీస్తాయి. స్థిరమైన వ్యవస్థలు, బలమైన సంస్థలు ఉన్న దేశంలో అభివృద్ధి సాధ్యం అవుతుంది. అబద్ధాల ప్రచారం, చిన్న విషయాలను పెద్దవిగా చూపే ప్రయత్నాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. సామాజిక మాధ్యమాలు, రాజకీయ ప్రచారాలు ద్వారా వచ్చే సమాచారాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించాలి. దేశ స్థిరత్వం, సామాజిక

# రాజకీయాల్లో మత చర్చ..

విజయవాడ, రాజకీయాల్లో మత విశ్వాసాలు, వ్యక్తిగత నమ్మకాలు, రాజకీయ ప్రయోజనాల చుట్టూ కొత్త చర్చ మొదలైంది. ప్రజాస్వామ్యంలో ప్రతి వ్యక్తికి తనకు నచ్చిన మతాన్ని ఆచరించే హక్కు ఉంది. అదే సమయంలో రాజకీయ నాయకులకు కూడా తమ వ్యక్తిగత విశ్వాసాలను పాటించే స్వేచ్ఛ ఉంటుంది. అయితే రాజకీయ అవసరాలకు అనుగుణంగా నమ్మకాలను మార్చుకున్నట్లు కనిపించడం, పదవులు లేదా రాజకీయ ప్రాధాన్యత కోసం ఒక వర్గానికి దగ్గరగా ఉండేందుకు మతపరమైన అంశాలను ఉపయోగించుకోవడం ఇప్పుడు విమర్శలకు కారణమవుతోంది.రాజకీయ పార్టీలు సాధారణంగా ఒక విధానం, సిద్ధాంతం, ప్రజా ప్రయోజనాల ఆధారంగా పనిచేస్తాయి. నాయకులు ఆ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వారి బాధ్యత. కానీ వ్యక్తిగత విశ్వాసాలు కూడా రాజకీయ అవకాశాలకు కొలమానంగా మారితే మాత్రం సమస్య తలెత్తుతుంది. ఒక నాయకుడు తనకు నచ్చిన విధంగా ప్రార్థన చేయడం లేదా ఏ మతపరమైన కార్యక్రమానికైనా వెళ్లడం తప్పు కాదు. అది పూర్తిగా వ్యక్తిగత విషయం. కానీ రాజకీయ ప్రయోజనం కోసం మాత్రమే అలాంటి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారనే భావన ప్రజల్లో ఏర్పడితే మాత్రం ఆ నాయకుడి నిజాయితీపై ప్రశ్నలు రావడం సహజం.ఇటీవల చోటుచేసుకుంటున్న కొన్ని పరిణామాలు, రాజకీయ నేతల వ్యాఖ్యలు ఈ చర్చకు మరింత బలం ఇస్తున్నాయి. పార్టీ అధినాయకత్వానికి దగ్గరవ్వడం, కీలక పదవులు పొందడం లేదా పార్టీలో తమ ప్రాధాన్యతను పెంచుకోవడం కోసం కొందరు నేతలు తమ వ్యక్తిగత విశ్వాసాలకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి ఆరోపణలు నిజమా కాదా అనేది పక్కన పెడితే, రాజకీయాల్లో వ్యక్తిగత నిబద్ధత ఎంత ముఖ్యమనే ప్రశ్న మాత్రం ముందుకు వస్తోంది.ప్రజలు తమ ప్రతినిధులను కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే అంచనా వేయరు. వారి మాటలు, పనితీరు, వ్యక్తిగత వైఖరి, ప్రజా సమస్యలపై స్పందించే తీరు అన్నింటినీ గమనిస్తారు. ఒక నాయకుడు తన అభిప్రాయాలను పరిస్థితులకు అనుగుణంగా తరచూ మార్చుకుంటున్నాడనే భావన కలిగితే, అతనిపై ప్రజల్లో విశ్వాసం తగ్గే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా మతం వంటి సున్నితమైన అంశాలను రాజకీయ లబ్ధి కోసం ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు వస్తే పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారుతుంది.మతాన్ని రాజకీయ ఆయుధంగా మార్చడం వల్ల సమాజంలో విభజన పెరిగే ప్రమాదం ఉంది. అదే సమయంలో ఏ నాయకుడి వ్యక్తిగత మత విశ్వాసాలపై తీర్పు చెప్పడం కూడా సరైన పద్ధతి కాదు. అసలు కొలమానం ప్రజా సేవ, మాటకు కట్టుబాటు, పారదర్శకత, ప్రజల సమస్యలపై నిబద్ధత కావాలి.పదవులు శాశ్వతం కావు. అధికారంలో ఉన్నప్పుడు లభించే గుర్తింపు కూడా ఎప్పటికీ కొనసాగదు. కానీ ప్రజల్లో ఏర్పడే విశ్వాసం మాత్రం నాయకుడి రాజకీయ ప్రయాణాన్ని నిర్ణయించగలదు. అందుకే రాజకీయ నాయకులు తమ వ్యక్తిగత నమ్మకాలను రాజకీయ లాభనష్టాలతో కలపకుండా, ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. అవకాశవాదానికి బదులుగా సిద్ధాంతపరమైన స్థిరత్వం, వ్యక్తిగత నిజాయితీ, ప్రజాసేవే రాజకీయ నాయకుడి అసలైన బలంగా మారితేనే ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల నమ్మకం మరింత బలపడుతుంది.

# అడ్డగోలుగా రేషన్ మాఫియా

గుంటూరు,గుంటూరు జిల్లాలో పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. రేషన్ డీలర్లను లక్ష్యంగా చేసుకుని 'బియ్యం మాఫియా' బెదిరింపులకు దిగుతుండటంతో డీలర్లు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. రేషన్ బియ్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాకుండా, బ్లాక్ మార్కెట్ తరలించేందుకు తమకే అప్పగించాలంటూ కొంతమంది మాఫియా ముఠా నాయకులు డీలర్లపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఈ అక్రమాలకు సహకరించని రేషన్ డీలర్లపై భౌతిక దాడులు, ప్రాణాపాయ బెదిరింపులకు పాల్పడుతున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఈ అక్రమ దందా వెనుక తిరుమలశెట్టి అనిల్ అనే వ్యక్తి, అతని అనుచరులు ఉన్నారని గుంటూరు జిల్లా రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. అనిల్ మరియు అతని గ్యాంగ్ నుంచి తమకు తీవ్ర ప్రాణహాని ఉందంటూ డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిందితుడైన అనిల్‌పై ఇప్పటికే జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో రేషన్ బియ్యం అక్రమ రవాణా, బెదిరింపులకు సంబంధించిన క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయని సంఘం నేతలు గుర్తు చేస్తున్నారు.గతంలో కూడా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనాలను స్థానిక ఎమ్మెల్యే గల్లా మాధవి స్వయంగా పట్టుకుని అధికారులకు అప్పగించిన ఘటన జిల్లాలో సంచలనం సృష్టించింది. అయినప్పటికీ రేషన్ మాఫియా ఆగడాలు తగ్గకపోవడంతో, రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు గుంటూరు జిల్లా ఎస్పీ (రాఖ) ని కలిసి వినతిపత్రం సమర్పించారు. క్షేత్రస్థాయిలో డీలర్లపై దాడులకు తెగబడుతున్న రౌడీ మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని, మాఫియాను పూర్తిగా కట్టడి చేసి డీలర్లకు తగిన పోలీస్ రక్షణ కల్పించాలని వారు ఎస్పీని కోరారు. పేదల బియ్యాన్ని దోచుకుంటూ, డీలర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఈ రేషన్ మాఫియా వెనుక ఉన్న పెద్దలెవరో తేల్చాలని గుంటూరు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నో మైనింగ్ జోన్ గా పంచదార్లకొండ

విశాఖపట్టణం,అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండల పరిధిలో ఉన్న చారిత్రాత్మక పుణ్యక్షేత్రం పంచదార్ల కొండలను నో మైనింగ్ జోన్‌గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. గురువారం గనుల, భూగర్భ శాస్త్ర శాఖ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో పంచదార్ల కొండల పరిధిలో గతంలో మంజూరు చేసిన 2,153 హెక్టార్ల విస్తీర్ణంలోని గ్రావెల్ క్వారీ లీజును తక్షణమే రద్దు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. గనుల తవ్వకాల వల్ల పంచదార్ల ప్రాంత పర్యావరణ సమతుల్యత దెబ్బ తినడమే కాకుండా, శతాబ్దాల నాటి పురాతన దేవాలయం, స్థానిక సహజ జల వనరులు, పురావస్తు ప్రాధాన్యత కలిగిన కట్టడాలకు తీవ్రమైన ముప్పు పొంచి ఉందని పర్యావరణ ప్రేమికులు, స్థానికులు చేసిన ఫిర్యాదులతో ఈ నిర్ణయం తీసుకున్నారు. పలు ప్రభుత్వం శాఖల తనిఖీల రిపోర్ట్, ఆరో జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వం ఈ రద్దు నిర్ణయం తీసుకుంది. పంచదార్ల కొండల పరిధిలో మైనింగ్ కార్యకలాపాలకు గతంలో విజయ్ కుమార్ నాయుడు దాసమన్ని అనే వ్యక్తికి 2153 హెక్టార్ల విస్తీర్ణంలో గ్రావెల్ క్వారీ లీజును ప్రభుత్వం మంజూరు చేసింది. ఇది మే 14, 2036వరకు అమల్లో ఉండాలి. ఈ లీజుపై వచ్చిన విమర్శలు, వివిధ వర్గాల ఫిర్యాదు, ప్రభుత్వ వర్గాల నివేదికలను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం లీజును రద్దు చేసింది. రాంబిల్లి మండలంలోని పంచదార్ల కేవలం సాధారణ కొండల ప్రాంతం కాదు. అది శతాబ్ధాల నాటి ఘనమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రం. ఇక్కడ వెలిసిన పురాతన ఆలయాలు, చారిత్రక శిల్పకళా సంపద ఆంధ్రప్రదేశ్ సంస్కృతికి నిదర్శనాలు. పంచదార్ల కొండల నుంచి వచ్చే సహజ సిద్ధమైన ప్రవాహాలు, నీటి ఊటలు ఇక్కడి ఆధ్యాత్మిక ప్రాధాన్యతను

# తెలుగు ఎంపీలు మరీ ఇంత దారుణమా...

న్యూఢిల్లీ,లోక్ సభ రాజ్యసభ ఎంపీలకు తమ నియోజకవర్గాలలో ఖర్చు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుంది. అలా వచ్చిన నిధులను సకాలంలో ఖర్చు చేయకపోతే మురిగి పోతాయి. లోక్ సభ సభ్యులకు సొంత నియోజకవర్గంగా పార్లమెంట్ పరిధి ఉంటుంది. ఇక రాజ్యసభ సభులు అయితే నోడల్ జిల్లాను ఎంచుకుని అక్కడ నిధులను ఖర్చు పెట్టవచ్చు. వారు అవసరం అనుకుంటే ఎక్కడైనా నిధులు కేటాయించవచ్చు. మరి ఇంతలా కేంద్రం నుంచి నిధులు వస్తున్నప్పటికీ ఖర్చు విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల ఎంపీలు వెనకబడి ఉన్నారని నివేదికలు తెలియచేస్తున్నాయి. ఈ విషయంలో ఉత్తరాది రాష్ట్రాల ఎంపీలు ముందు వరసలో ఉన్నారని వారు తమకు కేటాయించిన నిధులను బాగానే ఖర్చు చేశారు అని నివేదికలు చెబుతున్నాయి.ఇదిలా ఉంటే కేంద్ర గణాంక కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం చూస్తే తెలుగు రాష్ట్రాలలో ఎంపీలు తక్కువగా ఎంపీ ల్యాడ్స్ ని ఖర్చు చేశారు అని తెలుస్తోంది. అందులో కూడా తెలంగాణకు చెందిన పలువురు ఎంపీలు తమ ఎంపీ ల్యాడ్స్ నిధులను అత్యంత తక్కువగా ఖర్చు చేశారని ఈ నివేదిక చెబుతోంది. దేశవ్యాప్తంగా చూస్తే ఎంపీ ల్యాడ్స్ నిధుల వినియోగం సగటున 75 శాతం ఉండగా తెలంగాణ ఎంపీల సగటు కేవలం 23 శాతం మాత్రమే ఖర్చు చేసినట్లుగా నమోదైంది. రెండు సంవత్సరాల కాలంలో తమకు కేటాయించిన నిధులలో కేవలం పది శాతం కంటే తక్కువ ఖర్చు చేసిన ముఖ్య తెలుగు ఎంపీల జాబితా కూడా ఉంది. ఆంధ్రప్రదేశ్ పార్లమెంట్ సభ్యుల ఎంపీ ల్యాడ్స్ నిధుల ఖర్చు వినియోగ శాతం జాతీయ సగటు కంటే చాలా తక్కువగా ఉంది అని అంటున్నారు. దీని మీద పౌర సమాజ ప్రాజెక్ట్ అయిన ఎంపవర్డ్ ఇండియన్ విడుదల చేసిన 2026 నాటి తాజా గణాంకాల ప్రకారం చూస్తే , ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మొత్తం 37 మంది ఎంపీలు అంటే లోక్ సభలో లోకసభ రాజ్యసభ కలిపి కేటాయించిన నిధులు వాటి వినియోగ వివరాలు చూస్తే ఖర్చు తక్కువగానే చేసినట్లుగా ఉంది. మొత్తం 554.5 కోట్లు నిధులలో వినియోగ శాతం కేవలం 22.86 శాతంగా ఉంది.ఇదిలా ఉంటే ఎంపీ ల్యాడ్స్ నిధులు ఖర్చు చేసినా పోర్టల్ అప్‌డేట్ లోపాలు ఉన్నాయని ఎంపీల ఆఫీసుల నుంచి వస్తున్న మాటగా ఉంది. పనుల్లో జాప్యానికి ప్రధాన కారణాలు అనేకం ఉన్నాయని ంటున్నారు. ఎంపీ ల్యాడ్స్ నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో పనులు పూర్తి కాకపోవడానికి బిల్లులు విడుదల కాకపోవడానికి గల కారణాలు ఉన్నయాని చెబుతున్నారు. అలాగే ఆమోదాల విషయంలో జాప్యం కూడా జరుగుతోందని అంటున్నారు. ఎంపీలు అభివృద్ధి పనుల కోసం సిఫార్సు లేఖలు ఇచ్చినప్పటికీ జిల్లా యంత్రాంగం వాటికి త్వరితగతిన పరిపాలనా అనుమతులు ఇవ్వకపోవడంతో పాటు నిర్వహణ సంస్థల నిర్లక్ష్యం కూడా ఉందని అంటున్నారు: మున్సిపల్ కార్పొరేషన్లు పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా వంటి ప్రభుత్వ అమలు సంస్థలు పనులను సకాలంలో పూర్తి చేయకపోవడం కూడా ఎంపీ ల్యాడ్స్ ఖర్చు విషయంలో కొంత వెంకబటుతనానికి కారణం అని చెబుతున్నారు. ఇక పోర్టల్ అప్‌డేట్స్ లో లోపాలూన్నయాని అంటున్నారు. క్షేత్రస్థాయిలో కొన్ని పనులు జరుగుతున్నప్పటికీ వాటి వివరాలను జిల్లా ప్రణాళిక అధికారులు కేంద్ర ప్రభుత్వ అధికారిక పోర్టల్‌లో సకాలంలో అప్‌లోడ్ చేయకపోవడం వల్ల కూడా నివేదికలలో ఎంపీలు తక్కువ ఖర్చు చూపిస్తోంది అని అంటున్నారు. ఏది ఏమైనా తెలుగు ఎంపీలు తమకు కేటాయించిన ఎంపీ ల్యాడ్స్ ని వేగంగా ఖర్చు చేస్తే వాటి ఫలితాలు అభివృద్ధి ఫలాలు అందరికీ చేరువ అవౌతాయని అంటున్నారు.

# మంత్రులు వీరేనా...

హైదరాబాద్, తెలంగాణ మంత్రివర్గంలో మార్పులు, విస్తరణపై కాంగ్రెస్‌లో ఉత్కంఠ నెలకొంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహా పలువురు కీలక నేతలు దిల్లీలో అధిష్ఠానంతో చర్చలు జరుపుతున్నారు. కొండా సురేఖపై క్రమశిక్షణ చర్యలు, ఆమె స్థానం కొత్తవారికి అవకాశం, ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవుల భర్తీపై ప్రధానంగా చర్చ జరుగుతున్నట్లు సమాచారం. లంబాడా, ఇతర బీసీ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే అంశం కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. శాసనసభ సమావేశాల అనంతరం మంత్రివర్గ విస్తరణపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రివర్గ మార్పులు, విస్తరణపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహా పార్టీకి చెందిన పలువురు కీలక నేతలు ఢిల్లీ బాట పట్టడంతో ఈ వ్యవహారం మరోసారి చర్చనీయాంశమైంది. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో పాటు మంత్రి కొండా సురేఖ కూడా ఢిల్లీలో ఉన్నారు. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్టీ కేంద్ర నాయకత్వంతో సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ముఖ్యంగా కొండా సురేఖ వ్యవహారం, ఒకరిద్దరు మంత్రుల పనితీరు, వ్యవహారశైలితో పాటు మంత్రివర్గంలో కొత్తగా ఎవరికి అవకాశం కల్పించాలనే అంశాలు చర్చకు వచ్చినట్లు కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. భట్టి విక్రమార్క, మహేశ్‌కుమార్ గౌడ్‌లతోనూ పార్టీ అధిష్ఠానం చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం సాయంత్రమే కేసీతో సమావేశమై ఇటీవల పరిణామాల గురించి చర్చించారు. ఈ నేపథ్యంలో సురేఖ, చిన్నారెడ్డిలపై సీరియస్ యాక్షన్ తప్పదనే అభిప్రాయం పార్టీ వర్గాల నుంచి వ్యక్తమవుతోంది. క్రమశిక్షణ కమిటీ సిఫార్సు మేరకు వారిద్దరిపైన చర్యలకు మాత్రమే పరిమితమవుతారా... పూర్తిస్థాయిలో మార్పులు చేర్పులు ఉంటాయా అన్నది హాట్ టాపిక్‌గా మారింది. కొండా సురేఖను కేబినెట్ నుంచి తప్పిస్తే ఆమె స్థానాన్ని భర్తీ చేసేది ఎవరు..? ఖాళీగా ఉన్న మరో రెండు మంత్రి పదవులను కూడా భర్తీ చేస్తారా..? ఇప్పటికే ఉన్న మంత్రుల్లో ఇంకా ఎవరినైనా తొలగిస్తారా అన్నది కూడా చర్చనీయాంశంగా మారింది. కొండా సురేఖ స్థానంలో అదేవర్గానికి చెందినవారికి ఇవ్వాల్సి వస్తే ప్రస్తుతం విప్‌గా ఆది శ్రీనివాస్ పేరును పరిగణనలోకి తీసుకొనే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఖాళీగా ఉన్న రెండు మంత్రి స్థానాల్లో ఒకటి లంబాడా వర్గానికి కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరుతున్నట్లు తెలిసింది. ఆ వర్గం నుంచి బాలూనాయక్, రామచంద్రునాయక్ పోటీ పడుతున్నారు. మరో స్థానానికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లాకు చెందిన మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్లు ప్రచారంలో ఉన్నా.. ఇందులో సుదర్శన్ రెడ్డికి ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు సమాచారం. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం తనకు మంత్రి పదవి కావాలని పట్టుబడుతున్నారు. ఆయతే ఆయన సోదరుడు వెంకట్ రెడ్డి మంత్రివర్గంలో ఉన్న నేపథ్యంలో సోదరులిద్దరికీ చోటు కల్పించడానికి కాంగ్రెస్ అధిష్ఠానం సానుకూలంగా లేదనే ప్రచారం కూడా ఉంది. వారి విషయంలో అధిష్ఠానం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. ఇక స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూడా మంత్రి వర్గంలో స్థానం కోసం పోటీ పడుతున్నారు. ఆయన్ను మంత్రి వర్గంలోకి తీసుకుంటే ఇప్పటికే మంత్రిగా ఉన్న లక్ష్మణ్ కుమార్‌ను తప్పించి స్పీకర్ చేయవచ్చుననే ప్రచారం కూడా ఉంది.

# జీహెచ్ఎంసీలో డబుల్ బిల్లింగ్.. అసలు లెక్క ఇదే!




హైదరాబాద్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో డబుల్ బిల్లింగ్ పేరుతో భారీగా నిధుల దుర్వినియోగం జరిగిందంటూ వచ్చిన వార్తలపై జీహెచ్ఎంసీ అధికారిక వివరణ ఇచ్చింది. కొన్ని మీడియా కథనాల్లో పేర్కొన్నట్లు రూ.100 కోట్లకు పైగా, రూ.200 కోట్ల స్థాయిలో ఎలాంటి ఆర్థిక అక్రమాలు జరగలేదని స్పష్టం చేసింది. జీహెచ్ఎంసీ విజిలెన్స్ విభాగం నిర్వహించిన ప్రాథమిక విచారణలో 78 ఈఆర్‌పీ ఇన్వాయిస్‌లకు సంబంధించి రూ.6.92 కోట్ల మేర మాత్రమే వ్యత్యాసాలు గుర్తించినట్లు తెలిపింది.ఈ వ్యవహారానికి సంబంధించి వాస్తవ పరిస్థితులను ప్రజల ముందుంచేందుకు జీహెచ్ఎంసీ పత్రికా ప్రకటన విడుదల చేసింది. వార్తల్లో వచ్చిన కొన్ని అంకెలు, అంచనాలు వాస్తవాలకు భిన్నంగా ఉన్నాయని పేర్కొంది. ముఖ్యంగా వందలాది మంది కాంట్రాక్టర్లు, వందల కోట్ల రూపాయల అవకతవకలు జరిగాయంటూ వచ్చిన ప్రచారానికి ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది.

జీహెచ్ఎంసీయే గుర్తించిన వ్యవహారం

డబుల్ బిల్లింగ్ అంశాన్ని బయట వ్యక్తులు గుర్తించలేదని.. జీహెచ్ఎంసీ అంతర్గత వ్యవస్థల పరిశీలనలోనే ఈ విషయం వెలుగులోకి వచ్చిందని అధికారులు తెలిపారు. ఈఆర్‌పీ సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్ సందర్భంగా ఆన్‌లైన్ చెల్లింపుల విధానం, ఖాతాల విభజన, ఆర్థిక లావాదేవీలపై అదనపు కమిషనర్ (ఫైనాన్స్) నిర్వహించిన సమీక్షలో భాగంగా కొన్ని చెల్లింపుల్లో వ్యత్యాసాలు గుర్తించినట్లు వివరించారు. జీహెచ్ఎంసీ ఆర్థిక వ్యవస్థలో పారదర్శకతను పెంచేందుకు చేపట్టిన పరిశీలనలో భాగంగానే ఒకే పనికి సంబంధించిన ఇన్వాయిస్‌లు రెండుసార్లు ప్రాసెస్ అయిన అంశాలు బయటపడినట్లు పేర్కొన్నారు. ఈ విషయం గుర్తించిన వెంటనే సంబంధిత విభాగాలు చర్యలు ప్రారంభించాయని తెలిపారు.

రూ.6.92 కోట్లలో దాదాపు మొత్తం రికవరీ..

డబుల్ చెల్లింపులుగా గుర్తించిన మొత్తంలో దాదాపు మొత్తం తిరిగి వసూలు చేసినట్లు జీహెచ్ఎంసీ వెల్లడించింది. మొత్తం 78 ఈఆర్‌పీ ఇన్వాయిస్‌లకు సంబంధించి రూ.6,92,11,434 మేర వ్యత్యాసాలు గుర్తించగా.. అందులో 74 ఇన్వాయిస్‌లకు సంబంధించిన రూ.6,83,75,773 ఇప్పటికే రికవరీ చేసినట్లు తెలిపింది. మిగిలిన నాలుగు ఇన్వాయిస్‌లకు సంబంధించి రూ.8,35,661 డిమాండ్ డ్రాఫ్టుల రూపంలో అందాయని, ఆ మొత్తాన్ని జీహెచ్ఎంసీ జనరల్ ఫండ్‌లో జమ చేసే ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించింది. నిధుల రికవరీ విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని, అధికారిక ప్రక్రియ ద్వారానే మొత్తం వసూలు చేస్తున్నామని స్పష్టం చేసింది. వ్యత్యాసాలు గుర్తించిన వెంటనే సంబంధిత వెండర్లను జీహెచ్ఎంసీ ఈఆర్‌పీ వ్యవస్థలో బ్లాక్ చేసినట్లు అధికారులు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు వెల్లడించారు.

జూలైలోనే విచారణకు ఆదేశాలు

ఈ వ్యవహారంపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఇప్పటికే చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. జూలై 27న ఈ అంశాన్ని సమగ్ర విచారణ కోసం విజిలెన్స్ విభాగానికి అప్పగించినట్లు వెల్లడించారు. విజిలెన్స్ విభాగం అధికారులు సంబంధిత రికార్డులను పరిశీలించడంతో పాటు.. లావాదేవీల్లో భాగమైన అధికారులను, సిబ్బందిని, అధిక మొత్తాలు పొందిన కాంట్రాక్టర్లను కూడా విచారించినట్లు తెలిపారు. విచారణలో ఫైనాన్షియల్ అడ్వైజర్, సూపరింటెండెంట్, కంప్యూటర్ ఆపరేటర్, అప్పటి అదనపు కమిషనర్ (ఫైనాన్స్), చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ తదితరుల నుంచి వివరాలు సేకరించినట్లు పేర్కొన్నారు.

మేకర్-చెకర్ వ్యవస్థలో లోపాలు

ప్రాథమిక విచారణలో కొన్ని సాంకేతిక, వ్యవస్థాపరమైన లోపాలు గుర్తించినట్లు జీహెచ్ఎంసీ తెలిపింది. ముఖ్యంగా మేకర్--చెకర్ నియంత్రణ వ్యవస్థను అధిగమించడం, మూడు టీఆర్ఈడీఎస్ ప్లాట్‌ఫామ్‌లు, జీహెచ్ఎంసీ ఈఆర్‌పీ, జనరల్ ఫండ్ మధ్య సరైన సమన్వయం లేకపోవడం వల్ల కొన్ని డబుల్ చెల్లింపులు జరిగినట్లు గుర్తించినట్లు పేర్కొంది. టీఆర్ఈడీఎస్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా వచ్చిన ఇన్వాయిస్‌లను పరిశీలించే విధానంలో మరింత పటిష్టమైన నియంత్రణ అవసరమని గుర్తించినట్లు తెలిపింది. ఒకే ప్లాట్‌ఫామ్‌లో లేదా వేర్వేరు ప్లాట్‌ఫామ్‌లలో ఒకే ఇన్వాయిస్ మళ్లీ అప్లోడ్ అయిన సందర్భాలను ప్రస్తుత వ్యవస్థ పూర్తిగా నిరోధించలేకపోయిందని సంబంధిత సంస్థలు అంగీకరించినట్లు వివరించింది.

బాధ్యులపై చర్యలు కొనసాగుతున్నాయి

ఈ వ్యవహారంలో బాధ్యత ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించిన అధికారులపై చర్యలు ప్రారంభించినట్లు జీహెచ్ఎంసీ తెలిపింది. సర్వీస్ నిబంధనల ప్రకారం శాఖాపరమైన చర్యలు చేపడుతున్నామని వెల్లడించింది. ఒక అధికారి ప్రస్తుతం ఏ స్థానంలో ఉన్నా.. గతంలో జరిగిన బాధ్యతల నుంచి తప్పించుకునే అవకాశం ఉండదని స్పష్టం చేసింది. అయితే విజిలెన్స్ నివేదిక ప్రాథమిక విచారణ మాత్రమేనని, దానిని తుది నేర నిర్ధారణగా పరిగణించలేమని అధికారులు తెలిపారు. నిబంధనల ప్రకారం అభియోగాలు నమోదు చేయడం, వివరణ కోరడం, శాఖాపరమైన విచారణ నిర్వహించడం, ఆ తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. దురుద్దేశం, నేరపూరిత ఉద్దేశం ఉన్నట్లు ప్రత్యేక విచారణలో తేలితే క్రిమినల్ చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని జీహెచ్ఎంసీ స్పష్టం చేసింది.

ప్రత్యేక ఆడిట్‌కు ప్రతిపాదన

రూ.6.92 కోట్ల వ్యత్యాసాల గుర్తింపు ప్రాథమిక దశలో ఉన్న అంచనా మాత్రమేనని జీహెచ్ఎంసీ తెలిపింది. టీఆర్ఈడీఎస్ వ్యవస్థ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని లావాదేవీలపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని ప్రతిపాదించినట్లు వెల్లడించింది. జీహెచ్ఎంసీ చట్టంలోని సెక్షన్ 196 ప్రకారం ఈ ప్రత్యేక ఆడిట్ చేపట్టాలని సూచించినట్లు పేర్కొంది. ఆడిట్‌లో మరిన్ని వ్యత్యాసాలు బయటపడితే వాటిని కూడా పూర్తిగా వసూలు చేస్తామని స్పష్టం చేసింది.

కమిషన్, జీఎస్టీ ఆరోపణలపై స్పష్టత

కొన్ని వర్గాలు ప్రస్తావించిన 10 శాతం కమిషన్, 18 శాతం జీఎస్టీ అంశాలు ప్రస్తుతం జరిగిన విచారణలో నిర్ధారణ కాలేదని జీహెచ్ఎంసీ తెలిపింది. ప్రజాధనానికి సంబంధించిన ఏ అంశంలోనూ అక్రమాలను సమర్థించబోమని స్పష్టం చేసింది. జీఎస్టీకి సంబంధించి అవసరానికి మించి చెల్లింపులు జరిగితే వాటిని తిరిగి పొందే విధానం ఉందని తెలిపింది. ఇక కమిషన్ పేరుతో ఎవరైనా లంచాలు ఇచ్చినట్లు ఆధారాలు ఉంటే వాటిని విజిలెన్స్ విభాగానికి అందించాలని కోరింది. ఆధారాలు అందితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

చెల్లింపుల వ్యవస్థలో మార్పులు

ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా జీహెచ్ఎంసీ చెల్లింపుల వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చింది. ఒకసారి చెల్లింపు పూర్తయిన ఈఆర్‌పీ వోచర్‌ను మళ్లీ ప్రాసెస్ చేయకుండా సాంకేతిక నియంత్రణలు ఏర్పాటు చేసినట్లు తెలిపింది. ప్రతి చెల్లింపు బ్యాచ్ విడుదలకు ముందు ఈఆర్‌పీ, టీఆర్ఈడీఎస్, జనరల్ ఫండ్, ఆడిట్ రికార్డుల మధ్య తప్పనిసరి సమన్వయం ఉండేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. ప్రజాధనంలో ఒక్క రూపాయి కూడా నష్టం కాకుండా చూడటం తమ ప్రధాన లక్ష్యమని జీహెచ్ఎంసీ స్పష్టం చేసింది. వ్యవస్థలో ఎక్కడ లోపం జరిగినా బాధ్యతను నిర్ధారించి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

# ఉద్యోగ సంఘాల మధ్య విభేదాలు

నెల్లూరు,ఏపీలో ఉద్యోగ సంఘాల మధ్య విభేదాలు ముసురుకుంటున్నాయా? అన్న చర్చ జరుగుతోంది. ఉద్యోగుల డిమాండ్ల సాధనకంటూ ఏపీ జేఏసీ (అమరావతి) ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మూడు దశల ఉద్యమ కార్యాచరణ ప్రకటించగా, ఆయన తీరును నిరసిస్తూ రెవెన్యూ ఎంప్లాయిస్ యూనియన్, ఏపీ జేఏసీ నేతలు వేర్వేరుగా మీడియాకు ఎక్కడం చర్చనీయాంశం అవుతోంది. ప్రధానంగా ఏపీ జేఏసీ (అమరావతి) ఛైర్మన్ బొప్పరాజు రహస్య రాజకీయ అజెండా అమలు చేస్తున్నారని మిగిలిన ఉద్యోగ సంఘాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వంతో సానుకూల సహకారాన్ని కోరుకుంటూనే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను కించపరిచేలా బొప్పరాజు వ్యాఖ్యలు ఉన్నాయని తప్పుపడుతున్నారు. దీంతో ఉద్యోగ సంఘాల నేతలపై ఉద్యోగుల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై చాలా ఆశలు పెట్టుకున్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా ఉద్యోగుల పీఆర్సీ, డీఏ బకాయిల చెల్లింపు వంటి ఆర్థికాంశాలుపై ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు. గత రెండేళ్లలో రూ.22 వేల కోట్ల బకాయిల చెల్లింపు, ఒకటో తేదీన జీతాలు, 10 వేల మంది ఉద్యోగులకు ఓపీఎస్, 8 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు రెగ్యులరైజేషన్, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచడం వంటి డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చినా ఆర్థిక ప్రయోజనాలు అందజేయడంలో ఇంకా నిర్లక్ష్యం వహిస్తోందని ఉద్యోగ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అంటూ ఉద్యోగ సంఘాల జేఏసీలు ప్లాన్ చేస్తున్నాయి. ఇందులో భాగంగా అమరావతి జేఏసీ నేత బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గత శుక్రవారం విజయవాడలో సమావేశం నిర్వహించారు. అయితే ఆ సమావేశానికి హాజరైన వివిధ సంఘాల నేతలు, కొందరు కమ్యూనిస్టు పార్టీల నేతలు ఉద్యోగుల సమస్యలపై కాకుండా, రాజకీయ లక్ష్యాలతో మాట్లాడినట్లు కనిపిస్తోందని రెవెన్యూ ఎంప్లాయీస్ జేఏసీ ఛైర్మన్ భూపతిరాజు రవీంద్రరాజు అనుమానం వ్యక్తం చేస్తూ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేయడం సంచలనం రేపుతోంది. ప్రధానంగా అమరావతి జేఏసీ ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు లక్ష్యంగా భూపతిరాజు రవీంద్రరాజు చేసిన వ్యాఖ్యలు హీట్ పుట్టిస్తున్నాయి. బొప్పరాజు ఆధ్వర్యంలోని జరిగిన సదస్సులో కొందరు నాయకులతో బయట నుంచి వచ్చిన స్క్రిప్టు ప్రకారం మాట్లాడించేందుకు ప్రయత్నించారని చేసిన ఆరోపణలు సంచలనం సృష్టిస్తున్నాయి. సీఎం చంద్రబాబును విమర్శించడం, ఆయనపై వ్యంగ్య చిత్రాలు ప్రదర్శించడమే కాకుండా, సీఎం సతీమణి వ్యాఖ్యలను కూడా వ్యంగ్యంగా స్క్రీన్ పై ప్రదర్శించారని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనారోగ్యంతో బాధపడుతుంటే ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని భూపతిరాజు రవీంద్రరాజు మండిపడుతున్నారు. ఇక బొప్పరాజు నిర్వహించిన సదస్సుకు సంబంధం లేకుండా ఉద్యోగుల సమస్యలపై తాము సొంతంగా నిర్ణయం తీసుకుంటామని ఏపీ జేఏసీ ఛైర్మన్ విద్యాసాగర్ ప్రకటించారు.సమస్యల పరిష్కారానికి ముందుగా మంత్రులతో చర్చిస్తామని, అనంతరం ముఖ్యమంత్రితో భేటీ అవుతామని విద్యాసాగర్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. దీంతో అమరావతి జేఏసీతో సంబంధం లేకుండా తాము పనిచేస్తామని ఏపీ జేఏసీ తేల్చిచెప్పినట్లైంది. మరోవైపు బొప్పరాజు ప్రకటించి ఉద్యమ కార్యాచరణతోపాటు ముఖ్యమంత్రిపై విమర్శలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించారు. ఉద్యోగులు-ప్రభుత్వం మధ్య సఖ్యతను చెడగొట్టేలా బొప్పరాజు వెంకటేశ్వర్లు వ్యవహరిస్తున్నారని రెవెన్యూ మంత్రి ఆరోపించారు. తాము ఉద్యోగ సంఘాల డిమాండ్లపై చిత్తశుద్ధితో పనిచేస్తున్నప్పటికీ, గత ప్రభుత్వ బకాయిలను తమకు అంటగడుతూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ఈ పరిణామాలతో అమరావతి జేఏసీ ప్రకటించిన మూడు దశల ఉద్యమ కార్యాచరణపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వానికి తాము వ్యతిరేకం కాదని ఆ సమావేశంలో బొప్పరాజు ప్రకటించినప్పటికీ, ఆయన సమక్షంలో కొందరు నేతలు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితోపాటు ప్రభుత్వంతో సంబంధం లేని ముఖ్యమంత్రి సతీమణి భువనేశ్వరిపై వ్యంగ్య చిత్రాలు ప్రదర్శించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో బొప్పరాజు ప్రకటించిన ఉద్యమంతో తమకు సంబంధం లేదని మిగతా సంఘాల నేతలు చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని అంటున్నారు. ఏపీ జేఏసీ కూడా సొంతంగా పనిచేయాలని నిర్ణయించడంతో ఉద్యోగ సంఘాల్లో భిన్నాభిప్రాయాలు స్పష్టమవుతున్నాయని అంటున్నారు.

# అధికారులు..మేమే లోకల్...



హైదరాబాద్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమం సందర్భంగా అధికారులు ప్రొటోకాల్ పాటించకపోవడంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అలిగి వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. ముఖ్య అతిథి అయిన దానం రాకుండానే అధికారులు లక్కీ డ్రా నిర్వహించడంతో అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఆ వ్యవహారంపై మీడియా సమావేశం ఏర్పాటు చేసిన దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాత బస్తీ ఎమ్మెల్యేల లాగా అధికారులపై దాడి చేస్తేనే వారు మాట వింటారు అంటే అలా చేయడానికి రెడీ అని ఆయన షాకింగ్ కామెంట్స్ చేశారు.అంతేకాదు, ప్రభుత్వ అధికారులను కొట్టడం తనకు కొత్తేమీ కాదని, అది తనకు అలవాటేనని ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. గతంలో ఒక ప్రభుత్వ అధికారిని కొట్టి జైలుకు కూడా పోయానని మీడియా ముందే ఆయన వ్యాఖ్యానించడం విశేషం. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందని, లబ్ధిదారుల జాబితాలో తన నియోజకవర్గం వారు కాకుండా బయటివారు ఉన్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇక, హౌసింగ్ బోర్డు ఎండీ గౌతమ్ తీరుతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని ఆయన అన్నారు. ఆయన వ్యవహారంపై సీఎం రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తానని, అసెంబ్లీలో కూడా ఈ వ్యవహారం గురించి ప్రస్తావిస్తానని చెప్పారు. రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా అధికారులు ప్రొటోకాల్ పాటించాలని అన్నారు.అధికారులు వస్తుంటారు పోతుంటారు?దానం నాగేందర్ లోకల్ అంటూ ఇడియట్ లో రవితేజ మాదిరి డైలాగ్ చెప్పారు దానం. ప్రభుత్వంపై అసంతృప్తి లేదని, తన వ్యాఖ్యలను వక్రీకరించొద్దని స్పష్టం చేశారు. ఎక్కడో కుట్ర జరుగుతోందని, అధికారుల ప్రవర్తన బాగోలేదని, దాని వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని అన్నారు.

కాక రేపుతున్న సీపీఐ కామెంట్స్

'తెలంగాణ క్యాబినెట్ లో మంత్రులకు పూర్తి స్థాయి స్వేచ్ఛ లేదు. దీంతో పనులు జరగడం లేదు. మంత్రులకు వారి శాఖలపై పూర్తి స్థాయి అధికారం, హక్కులతో పనిచేసే కల్పించాలి. వారికి స్వేచ్ఛ ఇవ్వకుంటే కొత్త సమస్యలు తెర మీదకు వస్తాయి. వారికి డబ్బులు విడుదల చేసే హక్కు లేదు. దానికి వారు ఆర్థిక శాఖ చుట్టూ తిరుగుతున్నారు. నా నియోజకవర్గానికి నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు పనులను ఆమోదించినా ఆర్థిక శాఖ నిధులు విడుదల చేయడం లేదు' అని కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రెండున్నరేళ్లుగా ఇదే సాగుతుందని, ఒక్క పని కూడా ముందుకు వెళ్లడం లేదని, నేను కాంగ్రెస్ మిత్రపక్షం సీపీఐ ఎమ్మెల్యేను కాబట్టి నేను ప్రభుత్వాన్ని బలంగా విమర్శించలేను. అలాగని మౌనంగాను ఉండలేను. మంత్రులు నా సౌమ్యతను తీసుకుని వ్యవహరిస్తున్నారు అని కూనంనేని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు పనులు వారి శాఖలకు సంబంధించిన పనులను ఆమోదించినా వాటికి ఆర్థికశాఖ నిధులు మంజూరు చేయక పోవడం మూలంగా పనులు ఆగిపోతున్నాయని ఆయన అంటున్నారు. 2023 శాసనసభ ఎన్నికల్లో సీపీఐ కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళ్లింది. ఈ ఎన్నికల్లో కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నియోజకవర్గం నుండి పోటీ చేసి ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం వెంకట్రావు మీద 26 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో విజయం సాధించాడు. ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు 37,555 ఓట్లు సాధించి మూడో స్థానానికి పరిమితం అయ్యాడు. కాంగ్రెస్ పార్టీతో పొత్తు మూలంగా మిత్రపక్షంగా ఉన్నప్పటికీ అభివృద్ధి నిధులు, రహదారులు, సింగరేణి ఉద్యోగాలు, భూ సమస్యలు, ఉద్యోగుల డీఏ, ఆర్టీసి వంటి అంశాలలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉన్నారు. ప్రభుత్వానికి బయట నుండి మద్దతు ఇస్తూనే వివిధ సమస్యలపై పార్టీ పరంగా గళం ఎత్తుతూనే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలోని వామపక్ష వాదులతో కలిసి పనిచేశారు. 1952లో దేశంలో సీపీఐ సాధారణ ఎన్నికల్లో రెండో అతిపెద్ద పార్టీగా నిలిచింది. 1964లో కమ్యూనిస్టులు సీపీఐ – సీపీఎంలుగా విడిపోయిన తర్వాత కాంగ్రెస్ పో కలిసి నడిచేందుకు సీపీఐ మొగ్గుచూపింది. 1980, 1985, 1994 ఎన్నికల్లో సీపీఐ టీడీపీతో పొత్తు పెట్టుకుంది. 2004లో సీపీఐ, సీపీఎంలు కాంగ్రెస్ పార్టీతో పొత్తుపెట్టుకుని 15 స్థానాల్లో గెలిచాయి. తెలంగాణ – ఆంధ్ర విడిపోయిన తర్వాత వామపక్షాలు రెండు రాష్ట్రాల్లో బలహీనపడ్డాయి. 2023 ఎన్నికల్లో రెండు తెలుగు రాష్ట్రాలలో కొత్తగూడెం నుండి కూనంనేని ఒక్కరే సీపీఐ నుండి గెలవడం గమనార్హం.

## గుండెపోటు తో నడిరోడ్డుపై కుప్పకూలిన అజ్ఞాత వ్యక్తి

గుంటూరు,రాజుపాలెం మండలం వీరమ్మ కాలనీ సమీపంలోని హైవేపై విషాదం చోటుచేసుకుంది. కొండమోడు నుంచి నకరికల్లు వైపు బైక్పై వెళ్తున్న వ్యక్తికి మార్గమధ్యంలో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

# వైసీపీ లోగుట్టు...దిద్దుకోకపోతే భారీ షాక్

విజయవాడ,వైసీపీ పైకి పటిష్టంగా ఉన్నట్లుగా కనిపిస్తోంది. కానీ సంస్థాగతంగా ఎన్నో లోపాలు సమస్యలు ఉన్నాయని అంటున్నారు. రాజకీయాల్లో జనాదరణ ఉండడం ఒక్కటే కొలమానం కాదు, ప్రజాకర్షణ అంటే జనాలను ఎక్కువగా తమ సభలకు రప్పించుకోవచ్చు.జేజేలు పలికించుకోవచ్చు. అయితే అవన్నీ ఓట్లు కావు. ఓట్లుగా మారాలంటే ఆ కథ వేరేగా ఉంటుంది. పొలిటికల్ గ్లామర్ వేరు పొలిటికల్ గ్రామర్ వేరు. గ్లామర్ లేకుండా గ్రామర్ ఉన్నా రాజకీయంగా రాణించవచ్చు. కానీ గ్లామర్ ఉండి గ్రామర్ లేకపోతే మాత్రం మనుగడ కష్టంగా మారుతుంది. దీనికి అనేక ఉదాహరణలు ఉన్నాయి. పుబ్బలో పుట్టి మఖలో మాడిపోయిన పార్టీలు కూడా ఉన్నాయి. ఎంతో మంది సెలబ్రిటీలకు తరగని జనాదరణ ఉంటుంది. కానీ వారు రాజకీయంగా పార్టీలు పెట్టి ఎందుకు ఫెయిల్యూర్ అవుతున్నారు అంటే పొలిటికల్ గ్రామర్ లేకపోవడమే అన్నది నిష్టుర సత్యం. ఇటీవల కాలంలో కొన్ని సర్వేలు వస్తున్నాయి. వైసీపీ గ్రాఫ్ పెరుగుతోంది అని అంటూ. అందులో అతిశయోక్తులు పక్కన పెడితే నిజాలు కూడా ఉన్నాయి. ఎలా అంటే అధికారంలో ఉన్న పార్టీకి యాంటీ ఇంకెంబెన్సీ అన్నది సహజం. మరి అది ప్రతిపక్షానికే టర్న్ అవుతుంది. అలా వైసీపీకి కూడా జరిగి ఉండొచ్చు. కానీ అలా గ్రావిటీ మాదిరిగా వస్తున్న ఈ యాంటీ ఇంకెంబెన్సీని ఒడిసి పట్టుకుని తమకు అనుకూలంగా చేసుకునే సామర్థ్యం సత్తా వైసీపీకి ఏ మేరకు ఉన్నాయన్నదే అసలైన ప్రశ్నగా ముందుకు వస్తోంది. వైసీపీ పెట్టి పదిహేనేళ్ళు అయింది కదా ఆ పార్టీ బలంగా ఉంది కదా అంటే అవన్నీ కరెక్టే కానీ ఈ రోజున ఎలా గ్రౌండ్ లెవెల్ లో ఉంది అన్నదే ముఖ్యమని అంటున్నారు. కానీ ఆయన పేరుతో వచ్చే ప్రతీ ఓటుని జాగ్రత్తగా ఈవీఎంలలో వేయించుకునే స్తోమత కలిగిన పార్టీ యంత్రాంగం జిల్లాలలో నియోజకవర్గాల స్థాయిలో ఉందా అన్నదే పెద్ద చర్చ. వైసీపీ 2024లో ఓటమి పాలు అయ్యాక చాలా మంది పార్టీని వీడిపోయారు. దాని కంటే ముందు చూస్తే అనేక మంది సైలెంట్ అయ్యారు. ఇక వైసీపీ చేసిన రాజకీయ బదిలీలు షిఫ్టింగులు అన్నీ కూడా ఆ పార్టీకి అధిక శాతం అసెంబ్లీ నియోజకవర్గాలలో బలమైన ఇంచార్జిల లోటుని స్పష్టంగా చూపిస్తున్నాయని అంటున్నారు. ఒక ప్రముఖ సెఫాజలిస్ట తాజాగా వైసీపీ గ్రౌండ్ లెవెల్ పరిస్థితి గురించి మాట్లాడుతూ వైసీపీకి జనంలో ఆదరణ పెరిగినా అది ఓట్లుగా మార్చుకునేలా పార్టీ యంత్రాంగం ఉండాలని అన్నారు. నూటికి డెబ్భై శాతం అసెంబ్లీ నియోజకవర్గాలలో వైసీపీకి వీక్ అయిన ఇంచార్జిలే ఉన్నారని అన్నారు. వీరంతా వైసీపీకి ఓటు బ్యాంక్ ని పెంచే వారు కారని కూడా చెప్పుకొచ్చారు.వ్ వచ్చే ఎన్నికల నాటికి వైసీపీ బలమైన అభ్యర్ధులతో బరిలోకి దిగాల్సిన అవసరం ఉందని సూచించారు. ఎందుకంటే కూటమి బలంగా ముందుకు వస్తుందని దానిని ఢీ కొట్టాలంటే వైసీపీ ఇంచార్జిలు అన్ని

# ఆయిల్ పామ్ కు డబుల్ బొనంజా



ఖమ్మం,ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతుల పంట పండింది. ఆయిల్ పామ్ గెలల ధరలు మరోసారి రికార్డు స్థాయికి చేరాయి. టన్ను గెలల ధర రూ. 24,025కు పెరిగింది. దేశంలో ఆయిల్ పామ్ సాగు చరిత్రలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక ధర ఇదేనని అధికారులు తెలిపారు. దీంతో ఆయిల్ పామ్ రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. జూలై నెలలో టన్ను గెలలకు రూ. 23,783 ధర అమలులో ఉండగా.. ఆగస్టు చివరి నాటికి మరో రూ. 242 పెరిగి రూ. 24,025కు చేరింది. పెరిగిన ధరను ఆగస్టు నెలకు వర్తింపజేయనున్నట్లు టీజీ ఆయిల్‌ఫెడ్ జీఎం సుధాకర్ రెడ్డి వెల్లడించారు. అంతర్జాతీయ మార్కెట్లలో పామాయిల్ ధరల కదలికలు, ఉత్పత్తి పరిస్థితులు తదితర అంశాల ప్రభావంతో గెలల ధరల్లో మార్పులు చోటుచేసుకుంటుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇక గెలల ధర పెరగడమే కాకుండా రైతులకు చెల్లింపుల విషయంలోనూ ఆయిల్‌ఫెడ్ కీలక మైలురాయిని చేరింది. ఆగస్టు నెలలో గతంలో ఎన్నడూ లేనంతగా సుమారు రూ. 175 కోట్లను ఆయిల్ పామ్ రైతులకు చెల్లించినట్లు అధికారులు తెలిపారు. ఒకే నెలలో ఇంత భారీ మొత్తాన్ని రైతులకు చెల్లించడం సంస్థ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిందన్నారు. ఆయిల్ పామ్ పంటకు సాధారణ పంటలతో పోలిస్తే దీర్ఘకాలిక పెట్టుబడి, నిర్వహణ అవసరమైనప్పటికీ.. గెలల ధరలు మెరుగ్గా ఉంటే రైతులకు స్థిరమైన ఆదాయం లభించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం రికార్డు ధర నమోదవడం వల్ల సాగు విస్తీర్ణం పెంచుకోవాలనుకునే రైతుల్లోనూ ఆసక్తి పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ రంగ నిపుణులు భావిస్తున్నారు. తెలంగాణలో ఆయిల్ పామ్ సాగును విస్తరించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహక చర్యలు చేపడుతోంది. నీటి వసతి, నాట్లకు సంబంధించిన సహాయం, డ్రిప్ వంటి మౌలిక సదుపాయాలతో పాటు మార్కెటింగ్, ప్రాసెసింగ్ వ్యవస్థలను అభివృద్ధి చేయడం ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారు. పామాయిల్ దిగుమతులపై దేశం ఆధారపడటాన్ని తగ్గించడం, దేశీయంగా ఉత్పత్తిని పెంచడం కూడా ఆయిల్ పామ్ సాగు విస్తరణ వెనుక ఉన్న ప్రధాన లక్ష్యాల్లో ఒకటిగా అధికారులు చెబుతున్నారు. ఆయిల్ పామ్ గెలలకు రికార్డు ధర లభించడం తమకు ఎంతో ఊరటనిస్తోందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాగు ఖర్చులు, కూలీల వ్యయం, ఎరువులు, నీటి నిర్వహణ వంటి వ్యయాలు పెరుగుతున్న సమయంలో గెలలకు లభిస్తున్న మెరుగైన ధర ఆదాయాన్ని పెంచుతుందని చెబుతున్నారు. ధరలు ఇదే స్థాయిలో కొనసాగితే ఆయిల్ పామ్ సాగు మరింత ఆకర్షణీయంగా మారే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సజ్జల టార్గెట్ గా విజయసాయి పాలిటిక్స్



విజయవాడ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, కొత్త రాజకీయ పార్టీ స్థాపించే దిశగా అడుగులు వేస్తున్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి విడుదల చేసిన రెండు పేజీల ఓపెన్ లెటర్ ఆ పార్టీలో పెద్ద తుఫానునే సృష్టించింది. కేవలం ఆత్మరక్షణ కోసం మాత్రమే కాకుండా, ఏకంగా వైఎస్సార్‌సీపీ మునిగిపోతున్న నౌకగా మారడానికి ప్రధాన కారకుడు సజ్జల రామకృష్ణారెడ్డి అనబడే ఓ శక్తివంతమైన కోటరీనేనని ఆయన నేరుగా నిందించడం సంచలనం రేపింది. కొత్త పార్టీ ఆవిర్భావానికి ముందే సాయిరెడ్డి విసిరిన ఈ సవాలు, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాజకీయ చదరంగంలో సజ్జల పాత్రపై ఉన్న ఆరోపణలను ఒక్కసారిగా క్యాడర్ ముందుకు తీసుకొచ్చింది. గడిచిన కొన్నేళ్ల పరిణామాలను పరిశీలిస్తే, వైఎస్సార్‌సీపీ సాధించిన 2019 ఘనవిజయం తర్వాతి కాలంలో పార్టీలో సజ్జల ప్రభావం అమాంతం పెరిగిపోయిందనేది రాజకీయ వర్గాల్లో బహిరంగ రహస్యమే. అయితే ఆశ్చర్యకరంగా సజ్జల చేతికి తాడేపల్లి పవర్ సెంటర్ వచ్చినప్పటి నుంచే జగన్‌కు వరుస ఎదురుదెబ్బలు తగలడం మొదలయ్యాయి. 2024 ఎన్నికల్లో కేవలం 11 సీట్లకు పరిమితమై ప్రతిపక్ష హోదాను కూడా కోల్పోవడం, ఢిల్లీ స్థాయిలో పార్టీకి సంబంధాలు తెగిపోవడం, కీలకమైన నంబర్-2 నాయకులంతా పక్కకు తప్పుకోవడం, చివరకు వైఎస్ కుటుంబంలోనే చీలిక వచ్చి షర్మిల, విజయమ్మలు దూరమవ్వడం వంటివన్నీ సజ్జల పర్యవేక్షణ కాలంలోనే జరిగాయి. సాయిరెడ్డి లేఖ సజ్జలపై విసిరిన విమర్శ మాత్రమే కాదు. అది జగన్ సొంతంగా నిర్ణయాలు తీసుకోలేరు, కోటరీ చేతిలో బందీ అయ్యారు అన్న సత్యాన్ని పార్టీ కేడర్‌కు నమ్మించేలా వేసిన పక్కా పొలిటికల్ స్కెచ్ 2024 దారుణ ఓటమి తర్వాత కూడా తాడేపల్లి గడప దాటి అసలు నిజాలు జగన్‌కు చేరకపోవడానికి సజ్జల వ్యవహారశైలే కారణమని గ్రామ స్థాయి నాయకుల వరకు తీవ్ర ఆక్రోశంతో ఉన్నారు. సాయిరెడ్డి బహిరంగంగా లేఖ రాయడం ద్వారా, ఆ నిరాశలో ఉన్న కేడర్ మొత్తాన్ని తన వైపు తిప్పుకోవడానికి లేదా వారిలోని అసమ్మతిని బయటకు తేవడానికి బలమైన పునాది వేశారు. జగన్ నమ్మకస్థుడిగా 15 నెలలు జైలు జీవితం గడిపిన సాయిరెడ్డి వంటి నేతను సైతం అవమానించి పంపేశారని చూపించడం ద్వారా, పార్టీ కోసం కష్టపడిన వారిని కాపాడుకోలేక కోటరీని మోసే నాయకుడు " అనే ముద్ర జగన్‌పై పడేలా చేశారు. ఇది భవిష్యత్తులో మిగిలిన ద్వితీయ శ్రేణి నేతలు కూడా పార్టీ మారడానికి మానసిక ధైర్యాన్ని ఇస్తుంది. విజయసాయిరెడ్డి లేఖతో ఇప్పుడు వైఎస్సార్‌సీపీ తాడేపల్లి వర్గాలు రక్షణ ధోరణిలోకి వెళ్లక తప్పడం లేదు. సజ్జలను సమర్థించుకుంటే సొంత పార్టీ శ్రేణులే తిరగబడే పరిస్థితి, ఆయనను పక్కన పెడితే తప్పు ఒప్పుకున్నట్లు అయ్యే పరిస్థితి జగన్‌కు ఎదురైందివిజయసాయిరెడ్డి సృష్టించిన ఈ రాజకీయ అలజడి కేవలం సజ్జల వర్సెస్ సాయిరెడ్డి యుద్ధం మాత్రమే కాదు. వైఎస్సార్‌సీపీ ఎంత త్వరగా తన తప్పులను సరిదిద్దుకోకపోతే అంత వేగంగా ఖాళీ అవుతుందనే హెచ్చరిక. ఢిల్లీ పెద్దలతో సంబంధాలు లేక, రాష్ట్రంలో ప్రజా క్షేత్రంలో నిలబడలేక, కుటుంబం అండ కోల్పోయి, ఇప్పుడు అంతర్గత కోటరీ రాజకీయాల్లో మునిగిపోతున్న వైఎస్సార్‌సీపీ నుంచి క్యాడర్ పక్కకు జరగడానికి సాయిరెడ్డి వేసిన ఈ టైమ్ బాంబ్ ' ప్రధాన కారణం కానుంది. ఈ లేఖ ద్వారా విజయసాయిరెడ్డి జగన్‌ను సజ్జల నుంచి వేరుచేసే ప్రయత్నం చేయలేదు. సజ్జలను నమ్ముకున్న జగన్‌కు పార్టీలో భవిష్యత్తు లేదనే సంకేతాన్ని క్యాడర్‌కు బలంగా పంపించారు. ఈ అగ్గి రాబోయే రోజుల్లో వైఎస్సార్‌సీపీలో ఎలాంటి రాజీనామాలు లేదా గ్రూపు జగడాలకు దారితీస్తుందో చూడాల్సి ఉంది.

# ఏకగ్రీవానికి నో అగ్రీ...



విజయవాడ, ఏకగ్రీవం వద్దు అని మరోసారి స్పష్టం చేశారు వైసీపీ చీఫ్ వైఎస్ జగన్. అది కూడా తన సొంత జిల్లా సొంత ప్రాంతం పులివెందుల వేదికగా ఆయన బిగ్గర స్వరం వినిపించారు. ఏకగ్రీవాలు అన్న మాటే వద్దు అని వైసీపీ లీడర్ ని క్యాడర్ ని ఆదేశించారు. ప్రతీ చోటా వైసీపీ పోటీ చేసి తీరాల్సిందే అని కూడా జగన్ గట్టిగానే దిశా నిర్దేశం చేశారు. దాంతో ఏపీలో ఏకగ్రీవాల విషయంలో బిగ్ వార్ కూటమి వర్సెస్ వైసీపీగా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకే రోజున అటు ప్రభుత్వ అధినేత చంద్రబాబు ఏకగ్రీవాలు అన్నవి అవసరమని ఆహ్వానించారు. పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు సభలో బాబు ఏకగ్రీవాల మీద కీలక వ్యాఖ్యలు చేశారు. దానికి ధీటుగా పులివెందుల నుంచి జగన్ పోటీ ఉండాల్సిందే అంటున్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను వైసీపీ నేతలు అంతా ఒక చాలెంజ్ గా తీసుకోవాలని జగన్ కోరారు. ఆయన పులివెందులలో పార్టీ నేతల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. అసలు ఎక్కడా ఏకగ్రీవం అన్నదే వద్దు, దానికి అసలు చాన్స్ ఇవ్వవద్దు అని చెప్పారు. ప్రతీ చోటా ప్రతీ సీటుకూ వైసీపీ పోటీ పడి తీరాల్సిందే అని కూడా జగన్ అన్నారు. ఇక అధికార పార్టీ నుంచి బెదిరింపులు వచ్చినా లేదా పోలీసులను ప్రయోగించినా దౌర్జన్యాలకు పాల్పడినా కూడా వైసీపీ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కోవాలని జగన్ కోరారు. భయపడకండి అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుంది అని జగన్ భరోసా ఇచ్చారు. అంతే కాదు వైసీపీ హయాంలో జరిగిన మేలుని, ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. ఏకగ్రీవాలు మేలు అని గ్రామ స్థాయిలో కక్షలు కార్పణ్యాలకు తావు లేకుండా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అంటున్నారు. ప్రభుత్వాలే వాటిని ప్రోత్సహిస్తూ వస్తున్నాయని కూడా ఆయన వివరంగా చెబుతున్నారు. ఇదిలా ఉంటే ఏకగ్రీవాలు అన్నవి గతంలో జరిగినవే అన్న సంగతిని కూటమి నేతలు గుర్తుకు తెస్తున్నారు. ఇక అధికారంలో ఏ పార్టీ ఉంటే వీలుగా ఏకగ్రీవాలు చేసుకోవడం ఎప్పటి నుంచో జరుగుతూ వస్తోంది. అలాంటిది అసలు ఏకగ్రీవం అన్న మాటే వినిపించకూడదని జగన్ ఒకటికి పదిసార్లు చెబుతున్నారు. అంటే పోటీకి వైసీపీ సై అంటోంది. అలాంటి పరిస్థితి ఉంటే కనుక అది గ్రామ స్థాయిలో కానీ పల్లెలలో కానీ ఒక రాజకీయ సమరానికే దారి తీస్తుందని అంటున్నారు. ఢీ అంటే ఢీ అంటూ రాజకీయం సాగి ప్రశాంత వాతావరణం వేడెక్కిపోతుంది అని అంటున్నారు. నిజంగా పోటీకి మరో పక్షం సిద్ధంగా ఉంటే అది ప్రజాస్వామిక విధానంగా చూడాలి. అలా కాకుండా పోటీని అనివార్యం చేయడం తగదన్న మాట వినిపిస్తోంది. అలాగే పోటీకి సిద్ధంగా ఎవరైనా ఉంటే ఏకగ్రీవం పేరుతో వారి గొంతు నొక్కే తీరు మంచిది కాదని అంటున్నారు. ఏది ఏమైనా ఏపీ అంతటా ఒకేలా రాజకీయం ఉండదు, స్థానికంగా ఉండే పరిస్థితుల బట్టి అది మారుతూ ఉంటుంది. అందువల్ల ఏకగ్రీవాలు వద్దు అని వైసీపీ బిగ్ సౌండ్ చేసినా అలాగే కావాలని కూటమి కోరినా అది స్థానిక పరిస్థితులను విశేషంగా ప్రభావితం చేస్తుందని అంటున్నారు. ఎక్కడికక్కడ లోకల్ గా ఎవరికి వారు నిర్ణయించుకోవాల్సిన ఎన్నికలను ప్రతిష్టగా మార్చాలనుకుంటే భీకర పోరుకు నాంది పలికినట్లు అవుతుందని అంటున్నారు.

# జూన్ నాటికి పోలవరం ప్రారంభం....



ఏలూరు,ఏపీకి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన కీలక అప్డేట్ వచ్చింది. తొలి దశ కింద కేంద్ర ప్రభుత్వం అందించే నిధులు 41.15 మీటర్ల నీటి నిల్వ మట్టానికే పరిమితమైనప్పటికీ, సివిల్ పనులు మాత్రం జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం అయిన 45.72 మీటర్ల వరకు కొనసాగుతాయని కేంద్రం స్పష్టం చేసింది. వైసీపీ ఎంపీ పీవీ మిథున్ రెడ్డి లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌధరి ఈ వివరాలను లిఖితపూర్వకంగా వెల్లడించారుపోలవరం ప్రాజెక్టు తొలి దశ పనులను 2027 జూన్ నాటికి పూర్తి చేయాలని స్పష్టమైన లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన సభకు తెలిపారు. ఎంపీ మిథున్ రెడ్డి పోలవరం ఫేజ్-1 నిధుల ఆమోదం, ఇప్పటివరకు విడుదల చేసిన గ్రాంట్లు, 2027 నాటికి నీటి నిల్వ లక్ష్యం, కాలువల నెట్‌వర్క్ పై కేంద్రాన్ని ప్రశ్నలు అడిగారు. వాటితోపాటు విద్యుత్ కేంద్రం, సహాయ పునరావాస బకాయిల వివరాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పిస్తున్న తాజా ప్రాజెక్టు నివేదికలు, యుటిలైజేషన్ సర్టిఫికెట్ల పురోగతిపై కేంద్ర మంత్రి సమాధానాలు ఇచ్చారు. కేంద్ర మంత్రి తెలిపిన వివరాల ప్రకారం, 41.15 మీటర్ల ఎలివేషన్ లెవెల్ వరకు నీటిని నిల్వ చేసే పోలవరం ఫేజ్ 1 పనులకు 2023 నాటి ధరల అంచనాల ప్రకారం రూ. 30,436.95 కోట్ల నిధులు అందించడానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ ఆమోదించిన మొత్తం బడ్జెట్‌లో ఇంకా కేంద్రం నుంచి రాష్ట్రానికి చెల్లించాల్సిన బాకీ గ్రాంట్ రూ. 12,157.53 కోట్లుగా ఉంది. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 5,512.40 కోట్లు, గత ఆర్థిక సంవత్సరం 2025-26 లో రూ. 2,810.22 కోట్లను ప్రాజెక్ట్ పనుల కోసం విడుదల చేసింది. ప్రస్తుతం 41.15 మీటర్ల వరకు నీటిని నిల్వ చేసే క్రమంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం సజావుగా సాగుతోందని కేంద్ర మంత్రి వివరించారు. గ్యాప్-1, గ్యాప్-2లలో ప్రధాన డ్యామ్ నిర్మాణంతో పాటు భూసేకరణ, సహాయ పునరావాస పనులు మొత్తం 2027 జూన్‌కల్లా పూర్తి చేస్తామని వెల్లడించారు. అయితే కేంద్ర గ్రాంట్ 41.15 మీటర్ల వరకు ఉండే ఫేజ్-1 పరిధిలోని సివిల్ పనులు, 45.72 మీటర్ల వరకు భూసేకరణ, పునరావాస కార్యక్రమాలు, కాలువల నిర్మాణానికే వర్తిస్తుందని తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నిర్మాణ వ్యయాన్ని మాత్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే స్వయంగా భరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే ఏపీ ప్రభుత్వం అవసరమైన టెక్నికల్ డాక్యుమెంట్లు, యుటిలైజేషన్ సర్టిఫికెట్లను సకాలంలో సమర్పిస్తోందని ఆయన తెలిపారు.

## టీటీడీ డిప్యూటీ ఈఓ లోకనాథం ఇంట్లో ఏసీబీ దాడులు

తిరుపతి,టీటీడీ డిప్యూటీ ఈఓ లోకనాథం నివాసంలో ఏసీబీ దాడులు నిర్వహించింది. తిరుపతిలోని పెద్దకాపు లేఔట్ లోని ఇంట్లో సోదాలు జరిగాయి. కోట్ల ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. ఏసీబీ దాడుల సమయంలో ఇంట్లోనే టీటీడీ డిప్యూటీ ఈఓ లోకనాథం వున్నారు.

# కవిత ఆ వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారా



హైదరాబాద్,తెలంగాణా రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వైఖరి ఆమె రాజకీయ ధోరణి ప్రత్యర్థులను ఎంచుకునే విధానం అదే సమయంలో ఆమె చేస్తున్న విమర్శలు చర్చనీయాంశం అవుతున్నాయి. ఆమె తన సొంత కష్టాలను జనంలో పెడుతూ కన్నీరు పెడుతున్నారు. ఆమె తనను బీఆర్ఎస్ ఎందుకు సస్పెండ్ చేసింది అని ప్రశ్నిస్తున్నారు. తండ్రి కేసీఆర్ కి తనకు మధ్య చిచ్చు పెట్టారంటూ కొందరు నేతల మీద విమర్శలు చేస్తున్నారు. ప్రత్యేకించి రెడ్లను ఆమె టార్గెట్ చేస్తున్నారు అని అంటున్నారు. ఆమె ఎందుకు ఈ విధానాన్ని ఎంచుకున్నారు అన్నదే ఇపుడు సర్వత్రా చర్చనీయాంశం అవుతోంది. సోషల్ మీడియా కోసమా : ఇదిలా ఉంటే కల్వకుంట్ల కవిత సోషల్ మీడియాలో ప్రచారం కోసం మాట్లాడుతున్నారు అన్న చర్చ సాగుతోంది. ఆమె ఏమి మాట్లాడాలనుకుంటున్నారు, ఏమి మాట్లాడుతున్నారు అన్నది అర్థం కావడం లేదని అంటున్నారు. ఆమె మాటలు ఆమె చేస్తున్న వ్యాఖ్యల మీద బయట ఇదే డిస్కషన్ అవుతోంది. కవిత ఎంపీగా చేశారు, ఎమ్మెల్సీగా చేశారు, కానీ ఆమె చేస్తున్న విమర్శలు కానీ రాజకీయ వ్యాఖ్యానాలు కానీ పరిణితి లేకుండానే చేస్తున్నారా అన్న చర్చ కూడా సాగుతోంది. ఆమె ఏ రోజు ఎవరిని టార్గెట్ చేస్తారో కూడా అర్థం కావడం లేదని అంటున్నారు. ఒక రోజు ఆమె హరీష్ రావు మీద ఘాటు అయిన విమర్శలు చేస్తారు. ఆ మరుసటి రోజు హరీష్ రావుని క్షమిస్తాను అంటారు, ఆ వెంటనే మరో నేత మీద మండిపడతారు, ఇలా ఆమె చేస్తున్న విమర్శలకు విలువ ఉంటుందా అన్న చర్చ సాగుతోంది. ఇక కవిత హరీష్ రావుని తిడుతూ ఒక రోజు స్టేట్మెంట్ ఇస్తారు, ఆ మరుసటి రోజే సంతోష్ రావుని ఘాటుగా విమర్శిస్తారు. వీళ్లే నన్ను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించారు అని ఆమె అంటారు, ఇదంతా సోషల్ మీడియాలో మైలేజ్ కోసం ఆమె ఇలా మాట్లాడుతున్నారు అని అంటున్నారు. అయినా సరే ఆమె అనుకున్న మైలేజ్ రావడం లేదని కూడా వినిపిస్తోంది. తాజాగా ఆమె నిజామాబాద్ మీటింగులో మాట్లాడుతూ తాను హరీష్ రావుని సంతోష్ రావుని క్షమిస్తానేమో కానీ ప్రశాంత్ రెడ్డిని అసలు క్షమించను అంటూ హాట్ కామెంట్స్ చేశారు. దీంతో ఆమె బాధ ఏమిటో ఎవరికి అర్థం కావడం లేదని అంటున్నారు. కవిత మాట్లాడుతున్నది చూస్తే ఫక్తు ఫ్యామిలీ పంచాయతీగానే ఉంది. ఆమె బీఆర్ఎస్ నుంచి ఆ మధ్యన సస్పెండ్ అయ్యారు. ఈ రోజుకీ ఆమె అదే మాట మాట్లాడుతున్నారు. ఇదంతా జనంలో సానుభూతి కోసమే అని అంటున్నారు. అయితే అది రాకపోవడంతో ఆమె ఎవరెవరినో ముందు పెట్టి విమర్శలు చేస్తున్నారు. నిజానికి బీఆర్ఎస్ కేసీఆర్ ది. దాని వ్యవహారాలు మొత్తం చూస్తోంది కేటీఆర్. మరి ఒకరు తండ్రి అయితే మరొకరు అన్నయ్య, ఇలా సాగే ఫ్యామిలీ పంచాయతీలో ప్రశాంత్ రెడ్డికి కానీ మరొకరికి కానీ ఏమి సంబంధం ఉంటుందని ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ కి ఎవరైనా కవిత గురించి చాడీలు చెబితే వింటారా, ఆయన ఎంతటి సీనియర్ నాయకుడో అందరికీ తెలుసు కదా అంటున్నారు. పైగా కుమార్తె గురించి తండ్రికి చెప్పే పరిస్థితి ఉంటుందా అని అంటున్నారు. తనను పార్టీ నుంచి బయటకు పంపాలన్నా ఉంచాలన్నా కేసీఆర్ కి కేటీఆర్ కే సర్వాధికారాలు ఉంటాయని ఆమెకు తెలియదా అని ప్రశ్నిస్తున్నారు. కానీ వారిని వదిలేసి వేరే వాళ్లను అంటే లాభమేంటి అన్న ప్రశ్నలు వస్తున్నాయి. రెడ్లను దూరం చేసుకుంటే : తెలంగాణా రాజకీయాల్లో రెడ్లు బలమైన శక్తిగా ఉన్నారు. నిజానికి బీఆర్ ఎస్ రెండు సార్లు అధికారంలోకి రావడానికి రెడ్లు కూడా ప్రధాన కారణం అని చెబుతారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి పార్టీ పరంగానే ఓటు బ్యాంక్ ఉంది కానీ సొంతంగా సామాజిక వర్గం ఓట్లు ఎంత అన్న చర్చ వస్తోంది. అలాంటిది రెడ్ల మీద విరుచుకుపడితే కవిత కొత్త పార్టీకి కూడా లాభమేంటి అని అంటున్నారు. అయినా సరే కవిత ప్రతీ జిల్లా తిరుగుతూ అక్కడ రెడ్డి నాయకుల మీద నోరు పారేసుకుంటున్నారు అని అంటున్నారు. ఆమె ఈ మధ్యనే నల్గొండ జిల్లాకు వెళ్లి జగదీశ్వర రెడ్డిని అంటే ఆయన లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చేశారు అని అంటున్నారు. ఆ తర్వాత ఆమె నుంచి నో కామెంట్ అన్నట్లుగా ఫుల్ సైలెంట్ అయిపోయారని చెబుతున్నారు. ఇక మహబూబ్ నగర్ జిల్లాకు వెళ్ళి మరో రెడ్డి ఆయనను అంటే ఆయన కూడా ఘాటుగానే కౌంటర్ ఇచ్చేశారు. రాజకీయం చేయడం అంటే : ఇపుడు నిజామాబాద్ వెళ్ళి ప్రశాంత్ రెడ్డిని టార్గెట్ చేస్తున్నారు అని అంటున్నారు. నిజానికి కవిత తన పార్టీ బీసీల కోసం అని చెప్పుకుని తిరుగుతున్నారు కానీ బీసీలతో ఆమెకు సంబంధం ఏంటని బీసీ సంఘాలే ప్రశ్నిస్తున్నారు. రాజకీయం చేయడం అంటే ఇది కాదు కదా అని కూడా అంటున్నారు. తమ పార్టీ విధానాలు చెప్పుకోవాలి, నిర్మాణాత్మక విమర్శలు చేయాలి, అధికార పార్టీ తప్పులు ఉంటే ఎత్తి చూపాలి కానీ తమ కుటుంబ పంచాయతీలు జనంలో ఎత్తుకుని కన్నీరు పెట్టినా లేక ఒక సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసినా నష్టం తప్ప లాభం ఏమి ఉంటుందని అంటున్నారు. మొత్తానికి కవిత రాజకీయం అంతా సోషల్ మీడియాలో హైప్ కోసం అన్నట్లుగానే ఉందని కామెంట్స్ వస్తున్నాయి.

# సెక్రటేరియట్ భద్రత అధికారులకు మంత్రి మాస వార్నింగ్..



హైదరాబాద్, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత సచివాలయ తలుపులు సామాన్యులకు ఎప్పుడూ తెరిచే ఉంటాయని గొప్పగా చెప్పిన మాటలు నీటిమూటలుగానే మిగిలిపోతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల సమస్యల పరిష్కార వేదికగా ఉండాల్సిన తెలంగాణ ప్రజా సచివాలయం ఇప్పుడు సామాన్య ప్రజలకు అడుగుపెట్టలేని 'ఆంక్షల కోట'గా మారుతోంది. నాయకులు, వీ వీ ఐ పీ లకు రెడ్ కార్పెట్ పరిచి ఆహ్వానిస్తున్నఅధికారులు.. తమ సమస్యలు చెప్పుకోవడానికి ఎక్కడెక్కడి నుంచో వస్తున్న సామాన్యులకు మాత్రం రెడ్ సిగ్నల్ చూపిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇదే అంశం పై మంత్రులకు కూడా పిర్యాదు అందినట్టు సమాచారం.

రోజుకో నియమం.. విజిటర్ల నరకం..

మంత్రులను, అధికారులను కలసి తమ వినతిపత్రాలు అందజేసేందుకు తెలంగాణలోని మారుమూల ప్రాంతాల నుంచి ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు సచివాలయానికి వస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచే సచివాలయంలోకి అనుమతిస్తారని ప్రభుత్వం గతంలో ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. అక్కడ విధులు నిర్వహిస్తున్న స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది ఉదయం వేళల్లో ప్రజలను లోపలికి అనుమతించడం లేదు. సాయంత్రం 3 గంటల తర్వాతే రావాలంటూ గేట్ల వద్దే నిలిపివేస్తున్నారు. ఉదయాన్నే వచ్చిన సామాన్యులకు కనీసం తాగడానికి మంచి నీరు లేక గంటల తరబడి సచివాలయం బయటే నిరీక్షించాల్సి వస్తోంది. ప్రతిరోజూ ఏదో ఒక కొత్త నిబంధన పేరుతో విజిటర్లను ఇబ్బంది పెట్టడం సర్వసాధారణమైపోయింది.

వీఐపీలకొక న్యాయం.. సామాన్యులకొక న్యాయమా?

ఒకవైపు సామాన్య ప్రజలను కనీసం గేటు దాటనివ్వని భద్రతా సిబ్బంది, వీఐపీలు, అధికార పార్టీ లీడర్లు రాగానే సెల్యూట్లు కొడుతూ కనీస వెరిఫికేషన్ కూడా లేకుండా లోపలికి పంపిస్తున్నారు. "ప్రజా పాలన అని చెప్పి తమకు ఈ ఆంక్షలేంటి? వీఐపీలకు ఒక న్యాయం, మా లాంటి సామాన్యులకు ఒక న్యాయమా?" అని సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల ఈ పక్షపాత వైఖరిపై సచివాలయం వద్ద నిత్యం ఘర్షణ వాతావరణం నెలకొంటోంది.

సర్కార్‌పై పెరుగుతున్న విమర్శల పర్వం..

ప్రజా సచివాలయంలో సామాన్యులకు చోటు లేకుండా పోవడంపై పౌర సమాజం, ప్రజా సంఘాలు ప్రతిపక్షాల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా ప్రభుత్వం అని పేరు చెప్పుకుంటూ ప్రజలనే సెక్రటేరియట్ నుంచి దూరం పెట్టడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అధికారుల సమన్వయ లోపం, ఎస్పిఎఫ్ సిబ్బంది అతి ఉత్సాహం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందన్న చర్చ నడుస్తోంది.

అధికారులపై మంత్రి పొంగులేటి సీరియస్..

సచివాలయం వద్ద సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులు భద్రతా సిబ్బంది ప్రవర్తనపై సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. విజిటర్లను గంటల తరబడి బయట నిలబెట్టడం, రోజుకో రకమైన ఆంక్షలు విధిస్తుండటంపై సెక్రటేరియట్ భద్రతాధికారులపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సెక్రటేరియట్ లో ఎస్పీఎఫ్ వ్యవహరిస్తున్న విధానంపై మంగళవారం మంత్రి పొంగులేటికి ఫిర్యాదులు అందాయి. వెంటనే ఐ అండ్ పీ ఆర్ సెక్రటరీ ముకుంద రెడ్డిని తన చాంబర్ కు పిలిపించుకొని ఆంక్షలు అంశంపై ఆరా తీసినట్లు సమాచారం.

తక్షణ ఆదేశాలు..

ప్రజా ప్రభుత్వంలో మీడియాకు ఎలాంటి ఆంక్షలు ఉండకూడదని మంత్రి పొంగులేటి నొప్పి చెప్పారు. ఎస్పీఎఫ్ స్టాఫ్ కు తక్షణమే ఆదేశాలు ఇవ్వాలని ఆదేశాలిచ్చారు. మరోసారి తన దృష్టికి ఆంటీ వి రిపీట్ అయితే బాగోదని ఎస్పీఎఫ్ ఉన్నతాధికారులకు వార్నింగ్ ఇవ్వాలని మంత్రి పొంగులేటి చెప్పినట్లు సమాచారం..ఇదే సమయంలో అక్కడ రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కూడా ఉన్నారు. ప్రజా ప్రభుత్వంలో సచివాలయానికి వచ్చే సామాన్యులను గౌరవించాలని,వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకుని, సామాన్య ప్రజలకు సచివాలయంలోకి సజావుగా ప్రవేశం కల్పిస్తారో లేదో వేచి చూడాలి.

Edited, Printed, Published & owned by KOTAGIRI CHANDRA SHEKAR, Published From, H.NO.5-7-163 PRAKASHAM BAZAR, NALGONDA TOWN, TELANGANA- 508 001, Printed at KOTAGIRI GRAPHICS & KOTAGIRI OFFSET PRINTER, H.NO.5-7-163 PRAKASHAM BAZAR, NALGONDA TOWN, TELANGANA- 508 001. Editor: KOTAGIRI CHANDRA SHEKAR, RNINo. TELTEL/2022/86880, Cell:9440164140